ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



చిత్తూరు
జిల్లా వార్తలు

శుక్రవారం 15 మార్చి 2024

జిల్లాలో ఆ రెండు చోట్లా ఇన్‌చార్జులనే అభ్యర్థులుగా టీడీపీ అధిష్ఠానం ప్రకటించింది. గురువారం విడుదల చేసిన జాబితాలో పూతలపట్టు, పుంగనూరుకు మురళీమోహన్‌ను, చల్లా రామచంద్రారెడ్డిని ఖరారు చేసింది. దీంతో ఏడు అసెంబ్లీ స్థానాలకూ టీడీపీ అభ్యర్థులు ఖరారయ్యారు. చిత్తూరు ఎంపీకి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముందని పార్టీ వర్గాలు అంటున్నాయి.

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి



రొంపిచెర్లలో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకుంటున్న టీడీపీ శ్రేణులు

ఆ రెండు చోట్ల ఇన్‌చార్జులే అభ్యర్థులు



పూర్తి పేరు: చల్లా రామచంద్రారెడ్డి
పుట్టిన రోజు: 19.12.1964
భార్య: సుప్రియారెడ్డి, మాజీ సర్పంచి
కుమార్తె: పూజారెడ్డి
తల్లి: ప్రేమలతమ్మ, మాజీ ఎంపీపీ
తండ్రి: చల్లా ప్రభాకర్‌రెడ్డి, 1983, 1985లో పీలేరు ఎమ్మెల్యే
తాత: సీకే నారాయణరెడ్డి, 1962లో పీలేరు సీపీఐ ఎమ్మెల్యే
పదవులు: టీటీడీ బోర్డు మెంబరు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ డైరెక్టర్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి
పోటీ: 1989 ఎన్నికల్లో పీలేరు నుంచి పెద్దిరెడ్డి మీద పోటీ చేసి ఓడిపోయిన చల్లా రామచంద్రారెడ్డి, ఆ తర్వాత రొంపిచెర్ల ఎంపీపీగా పనిచేశారు.

- పుంగనూరులో చల్లా..
- పూతలపట్టులో మురళికి లైన్ క్లియర్
- రెండో జాబితా విడుదల చేసిన టీడీపీ
- జిల్లాలోని అన్ని స్థానాలపైనా స్పష్టత
- నేడో రేపో ఎంపీ అభ్యర్థినీ ప్రకటించే అవకాశం
- ఇప్పటికే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ప్రసాద్‌రావు

ఏడుగురు టీడీపీ అభ్యర్థులు వీరే

జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలకూ టీడీపీ అభ్యర్థులు ఖరారయ్యారు. కుప్పం నుంచి చంద్రబాబు నాయుడు, పలమనేరులో అమరనాథరెడ్డి, చిత్తూరు గురజాల జగన్మోహన్, గంగాధరనెల్లూరులో థామస్, నగరిలో గాలి భానుప్రకాష్, పూతలపట్టులో మురళీమోహన్, పుంగనూరు నుంచి చల్లా రామచంద్రారెడ్డి బరిలో దిగనున్నారు.



పూర్తి పేరు : కలికిరి మురళీమోహన్
పుట్టినతేదీ: 04.05.1979
తల్లిదండ్రులు: ధనమ్మ, అన్నయ్య
భార్య: అన్నపూర్ణ, జూనియర్ లెక్చరర్
పిల్లలు: ఇద్దరు కుమార్తెలు
స్వగ్రామం: గొడుగుచింత, పూతలపట్టు మండలం
విద్యార్హత: జర్నలిజం పీజీ, కామర్స్ విభాగంలో పీజీ, పీహెచ్‌డీ
వృత్తి : జర్నలిస్టు
పదవులు: ఏపీయూ డబ్ల్యూజే యూనియన్ లీడర్, ఇండియన్ జర్నలిస్టు యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్
రాజకీయ రంగం: గతేడాది జూన్ 9న పూతలపట్టు టీడీపీ ఇన్‌ఛార్జిగా నియామకం

అక్రమ కేసులతో పోరాడుతున్న 'చల్లా'

పుంగనూరు నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో మాజీ మంత్రి అమరనాథరెడ్డి మరదలు అనీషారెడ్డి పోటీ చేశారు. రెండేళ్ల కిందట రొంపిచెర్ల మండలానికి చెందిన టీడీపీ నాయకుడు చల్లా రామచంద్రారెడ్డికి టీడీపీ అధిష్ఠానం ఇన్‌ఛార్జి బాధ్యతల్ని అప్పగించింది. అనీషారెడ్డిని ఇన్‌ఛార్జి బాధ్యతల నుంచి తప్పించిన అధిష్ఠానం.. ఆమె భర్త శ్రీనాథ్ రెడ్డిని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించింది. చల్లా బాబు ఇన్‌ఛార్జిగా ఉన్నప్పటి నుంచీ మంత్రి పెద్దిరెడ్డితో పోరాడుతూ.. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. గతేడాది ఆగస్టులో చంద్రబాబు పర్యటన సందర్భంగా జరిగిన పుంగనూరు అల్లర్ల ఘటనలో చల్లా బాబు మీద పోలీసులు ఏకంగా హత్యాయత్నం వంటి ఏడు కేసులు నమోదు చేశారు. ఆయనతో పాటు వందల మంది శ్రేణులు కడప, చిత్తూరు జైళ్లలో మగ్గారు. ఇదిలా ఉండగా, 2019 ఎన్నికల్లో జనసేన తరఫున పోటీ చేసిన రామచంద్రయాదవ్ బీసీవై పార్టీని స్థాపించారు. వైసీపీ శ్రేణులు ఈయన మీద నిత్యం దాడులు చేస్తుండడంతో కేంద్ర సిఫార్సుతో వై కేటగిరీ భద్రత తెచ్చుకుని నియోజకవర్గంలో పర్యటించారు. వచ్చే ఎన్నికల్లో ఈయన టీడీపీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తారనే ప్రచారం జోరుగా జరిగింది. మొదటి జాబితాలో చల్లా పేరు లేకపోవడంతో ప్రచారం మరింత బలపడింది. తాజాగా విడుదల చేసిన రెండో జాబితాలో చల్లా పేరు ఉండడంతో పోటీపై స్పష్టత లభించింది. ఈ లెక్కన రాబోయే ఎన్నికల్లో వైసీపీ నుంచి మంత్రి పెద్దిరెడ్డి, టీడీపీ నుంచి చల్లా, బీసీవై నుంచి రామచంద్రయాదవ్‌లు పోటీ పడనున్నారు.

చురుగ్గా ప్రచార కార్యక్రమాల్లో ప్రసాదరావు

మాజీ ఐఆర్ఎస్ అధికారి ప్రసాదరావును చిత్తూరు ఎంపీ అభ్యర్థిగా టీడీపీ అధిష్ఠానం దాదాపుగా ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. నేడో రేపో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. దీంతో ఆయన నాలుగైదు రోజులుగా చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలోని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులను, కీలకమైన నాయకులను కలుస్తూ సహకారాన్ని కోరుతున్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. చిత్తూరు నగరంలోని కొంగారెడ్డిపల్లెలో ఇటీవల తన కార్యాలయాన్నీ ప్రారంభించారు.



ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్న ప్రసాద్‌రావు ←

అందరినీ కలుపుకొని వెళుతున్న మురళి

పూతలపట్టు నుంచి 2019 ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే లలితకుమారి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆమె పార్టీకి దూరంగా ఉండిపోయారు. అప్పటి నుంచి పూతలపట్టు నియోజకవర్గానికి ఇన్‌ఛార్జి లేరు. ఆయా మండలాల అధ్యక్షులే పార్టీని ముందుకు నడిపిస్తూ వచ్చారు. పూతలపట్టు మండలం గొడుగుచింత గ్రామానికి చెందిన మురళీమోహన్ తిరుపతి కేంద్రంగా జిల్లా స్థాయి జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. ఈయనకు టికెట్ ఇవ్వాలని నియోజకవర్గంలోని కీలక నాయకులు, అన్ని మండలాల అధ్యక్షులు అధిష్ఠానానికి ప్రతిపాదించారు. దీంతో చంద్రబాబు గతేడాది జూన్‌లో మురళీమోహన్‌కు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగించారు. అప్పటి నుంచి ఆయన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలోని సీనియర్ నాయకులను కలుపుకొని వెళ్తున్నారు. ఆ మధ్య అమరావతిలో చంద్రబాబుతో జరిగిన ఓ సమావేశంలో అధినేత మురళీమోహన్ పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. దీంతో పాటు గతేడాది ఆగస్టులో చంద్రబాబు పూతలపట్టులో భారీ బహిరంగ సభ కూడా నిర్వహించారు. గత నెలలో విడుదల చేసిన తొలి జాబితాలో మురళీమోహన్ పేరు లేకపోవడంతో శ్రేణులు కాస్త ఆందోళన పడినా, రెండో జాబితాలో పేరు ఉంటుందని పార్టీ పెద్దలు హామీ ఇవ్వడంతో కుదుటపడ్డారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ, ఇంటింటికి టీడీపీ.. వంటి కార్యక్రమాలతో మురళీమోహన్ నియోజకవర్గంలోని అన్ని ఇళ్లకూ వెళ్లారు. ప్రజలతో మమేకమయ్యారు. తన నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలను అత్యధికంగా పెంచడం, వసతులు లేనిచోట పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం, డబుల్ ఎంట్రీ ఓట్లు.. వంటి అంశాల మీద ఎప్పటికప్పుడు మండల, జిల్లా స్థాయి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తూ వచ్చారు.

17న ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షలు

- హెల్ప్ డెస్క్ నెంబరు 94910 77356

చిత్తూరు కలెక్టరేట్, మార్చి 14: ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షలు ఈనెల 17న చిత్తూరులోని మూడు కేంద్రాల్లో నిర్వహించనున్నారు. దీనికోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ షన్మోహన్ గురువారం తెలిపారు. అభ్యర్థుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టరేట్‌లో అభ్యర్థుల పరీక్షాకేంద్రాల వివరాలు, పరీక్షా సమయం, ఇతర సందేహాల నివృత్తికోసం హెల్ప్ డెస్క్ నెంబరు 94910 77356కు ఫోను చేయాలని సూచించారు. పరీక్షలకు హాజరయ్యే 2518 మంది అభ్యర్థుల కోసం ఎస్వీసెట్ (ఆర్వీఎస్ నగర్), సీటమ్స్ కాలేజ్ (మురకంబట్టు), పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాల (చిత్తూరు)లను పరీక్షా కేంద్రాలుగా గుర్తించామని చెప్పారు. ఈ మూడు కేంద్రాల్లో కలిపి 120 గదుల్లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. గ్రూప్-1 పరీక్షలు 17న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పేపర్-1 పరీక్ష, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పేపర్-2 పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 9గంటల నుంచి 9.45 వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 1.45గంటల వరకే అనుమతి ఉంటుందని, క్షణం ఆలస్యమైనా అనుమతి ఉండదని పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గుర్తించి ముందస్తుగానే పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలన్నారు. పర్యవేక్షణకోసం లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లను నియమించినట్లు చెప్పారు. సీసీ కెమెరాల నియంత్రణలో ఆబ్జెక్టివ్ టైపులో పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి హాల్‌టిక్కెట్, బాల్‌పాయింట్ పెన్ మినహా మరి ఏ ఇతర వస్తువులను అనుమతించరని స్పష్టం చేశారు. వేసవి దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థుల కోసం ముందస్తుగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఇతర వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

బీజేపీ నేతపై దాడి ఘటనలో కేసు నమోదు

- చిత్తూరు ఎస్పీతో మాట్లాడిన పురందేశ్వరి



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న ప్రేమ్‌కుమార్

పుంగనూరు, మార్చి 14: పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ కో-కన్వీనర్, అడ్వకేట్ పూల ప్రేమ్‌కుమార్‌పై బుధవారం వైసీపీ నాయకుల దాడికి సంబంధించి గురువారం రాత్రి పోలీసులు కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టే ధైర్యం ఎక్కడిదని తిట్టి రాష్ట్ర జానపదకళల అకాడమీ ఛైర్మన్ కె.నాగభూషణం, మరి కొందరు వైసీపీ నాయకులు మున్సిపల్ కార్యాలయం వద్ద గొడవ చేసినట్లు బాధితుడు ప్రేమ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దాడి విషయాన్ని ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రాజంపేట పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు సాయిలోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎస్పీ జాషువాతో ఫోనులో మాట్లాడుతూ.. దాడిచేసిన వారిపై వెంటనే కేసు నమోదు చేయాలనడంతో పోలీసులు స్పందించారని ప్రేమ్ కుమార్ చెప్పారు. గురువారం రాత్రి బీజేపీ నేతలు నానబాల కుమార్, పెద్దమఠం బాబు, కుమార్, ఆదినారాయణతో కలిసి పుంగనూరు సీఐ రాఘవరెడ్డికి ఫిర్యాదు ఇచ్చామన్నారు. తమ పట్ల ఎస్ఐ సుబ్బారెడ్డి వ్యవహరించిన తీరుపట్ల విచారించి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ చెప్పారని బాధితుడు చెప్పారు. పుంగనూరు హెడ్‌కానిస్టేబుల్ మహేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (శుక్రవారం)	: 6.25
సహరి (శనివారం)	: 5.09

'అధికార' అక్రమాలు ప్రశ్నిస్తే వేధింపులే!

- సోషల్ మీడియా వేదికగా వైసీపీ సర్పంచి భార్యపై నీచమైన పోస్టులు
- బెదిరేది లేదంటూ సవాల్ విసిరిన బాధితురాలు
- గతంలో మంత్రి పెద్దిరెడ్డినే అడ్డుకున్న తెగువ
- మండల వైసీపీ నేత అనుచరుడి భూ కబ్జాపై ఉద్యమం
- రెబల్ ఎమ్మెల్యేగా ప్రచారం



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కారును అడ్డుకుంటున్న నీలావతి (ఫైల్ ఫొటో)

కుప్పం, మార్చి 14: అధికార పార్టీకి చెందిన మండల నేత అనుచరుడి భూ కబ్జాను అడ్డుకున్న చరిత్ర ఆమెది. ఏకంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వాహనానికి ఎదురెళ్లి అన్యాయాన్ని ప్రశ్నించిన తెగువ చూపిన మహిళ. వైసీపీ పాలనలో అభివృద్ధి లేకపోగా, ఇసుక, క్వారీ, మద్యం దందాలు పెరిగిపోయాయంటూ ఆరోపించడమే కాక, వీటన్నింటికీ వ్యతిరేకంగా అధికార పార్టీ రెబల్ ఎమ్మెల్యేగా నిలబడతానని ఒక దశలో ప్రచారం కూడా చేసిన ధీరవనిత. అటువంటి మహిళను అధికార పార్టీ అంతేవాసులు నీచమైన పోస్టులతో అవమానిస్తున్నారు. ఈ పోస్టుల వ్యవహారం గురువారం శృతిమించింది. అయినా, ఆమె ఏమాత్రం తగ్గలేదు. ఎవరు ఏవిధంగా వేధించినా తగ్గేది లేదని, పంచాయతీ భూ కబ్జాపైనే కాకుండా ఇకమీదట అధికార పార్టీ నాయకుల ఇతర అక్రమాలపైనా ప్రశ్నిస్తూనే ఉంటానని వీడియో విడుదల చేశారు.

శాంతిపురం మండలం మొరసనపల్లె అధికార పార్టీ సర్పంచి జగదీశ్ సతీమణి నీలావతి. ఈమె బెంగళూరులో సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తున్నారు. లక్షల్లో వేతనం. గతేడాది ఆమె పంచాయతీకి చెందిన ఒక భూ కబ్జా విషయంలో జనంలోకి వచ్చారు. ఇంతకీ ఆ గొడవ ఏమంటే.. కుప్పం-పలమనేరు జాతీయ రహదారిని ఆనుకుని సర్వే నెంబర్ 26/11లో 64 సెంట్ల డీకేటీ భూమి వుంది. దీనిని ఆనుకుని మరో 14 సెంట్ల వంక పోరంబోకు ఉంది. ఈ డీకేటీ భూమి పక్కనే ఉన్న సుమారు అయిదెకరాల సెటిల్‌మెంట్ భూమిని స్థానికులనుంచి కర్ణాటకకు చెందిన ఓ వ్యక్తి కొన్నారు. డీకేటీ భూమిని సైతం ఈ సెటిల్‌మెంట్ భూమిలో కలిపేసుకున్నారన్న ఆరోపణలున్నాయి. ఇలా కొన్న భూమిని ప్లాట్లు వేసి పలువురికి విక్రయించారు. డీకేటీ భూమిగా భావిస్తున్న 64 సెంట్లలో సుమారు 20 సెంట్ల భూమిని వైసీపీ మండల కన్వీనర్ దండపాణి అనుచరుడు కొనుగోలు చేశారు. మిగిలిన భూమిని కూడా ఐదుగురు స్థానికులు కొని షెడ్లు వేసి టమోటా మండీ నడుపుతున్నారు. గతేడాది సెప్టెంబరులో భవన నిర్మాణాలకోసం చదును చేశారు. దీంతో ఆ స్థలం డీకేటీ భూమి అన్న విషయం బయటకు వచ్చింది. దీనిపై అప్పట్లోనే పంచాయతీ పరిధిలోని ప్రజలు ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. సర్పంచి జగదీశ్, ఎంపీటీసీ ఆర్ముగంతోపాటు పలువురు వార్డు సభ్యులు వీరికి మద్దతుగా నిలిచారు. సంతకోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. తహసీల్దారు వచ్చి పక్కనే వున్న వంక పోరంబోకు స్థలాన్ని సర్వే చేసి వెళ్లారు తప్ప ఈ భూమి జోలికి పోలేదు. దీంతో సర్పంచి, ఎంపీటీసీ, పలువురు వార్డు సభ్యులు వైసీపీకి రాజీనామా చేయడానికి సిద్ధమయ్యారు. ఎమ్మెల్సీ భరత్ కల్పించుకుని సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో శాంతించారు. ఆ సమస్య పరిష్కారం కాకపోవడంతో గతేడాది సెప్టెంబరు నెల 13వ తేదీన నియోజకవర్గ పర్యటనకు వచ్చిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వాహనాన్ని శాంతిపురం వద్ద జాతీయ రహదారిపై సర్పంచి, వార్డు సభ్యులు, గ్రామస్థులు అడ్డుకున్నారు. ఈ అడ్డగింతలో సర్పంచి సతీమణి నీలావతి ప్రముఖ పాత్ర పోషించారు. ఆమె ఏకంగా మంత్రి వాహనంపై వాలిపోయి ఆయనను నిలదీశారు. సర్పంచితో సహా వార్డు సభ్యులు కొందరు రాజీనామాలకు సిద్ధ పడడంతో కబ్జాకు గురైన డీకేటీ స్థలాన్ని తర్వాత గొర్రెల సంతకు విడిచిపెట్టేశారు.

అప్పట్నుంచీ వేధింపులే

భూ కబ్జాను అడ్డుకోవడంలో కీలకంగా వ్యవహరించిన వైసీపీకి చెందిన సర్పంచి జగదీశ్ సతీమణి నీలావతిపై అప్పట్నుంచి వేధింపులు మొదలయ్యాయి. సోషల్ మీడియా వేదికగా పలు పోస్టులు ప్రత్యక్షం అవుతున్నాయి. నీలావతి మాత్రం ఎక్కడా తగ్గలేదు. మండలంలో అభివృద్ధి లేమిని ప్రశ్నిస్తూ వీడియోలు పోస్టు చేస్తూ వస్తున్నారు. తాను రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడతానని చెప్పడమే కాక, మండలంలో ప్రచారానికి కూడా దిగారు. ఈ మండల నేతలు అనుచర గణాన్ని మరింత గట్టిగా ఉసిగొలిపారు. దీంతో బుధ, గురువారాల్లో నీలావతిపై రాయలేని భాషలో నీచమైన పద ప్రయోగం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు ప్రత్యక్షమయ్యాయి. ఆమె గౌరవాన్ని తీవ్రంగా భంగపరిచేలా ఉన్న ఈ పోస్టులు వైరల్ అయ్యాయి. నీలావతి ఏమాత్రం కుంగిపోలేదు. కౌంటర్‌గా వీడియో చేసి అదే సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. ఎవరు ఎన్నిరకాలుగా వేధించినా భయపడేది లేదని తెగువ ప్రదర్శించారు. ఈవిధంగా అవమానించడం తనకు ఎంతో బాధ కలిగిస్తున్నా తట్టుకుని నిలబడుతున్నానని కన్నీళ్లతో చెప్పారు.

మనకు సరైన పాలకుడు కావాలి



నీలావతి

వీడియోలో నీలావతి బాధపడుతూ, ఆవేదన, ఆగ్రహాలు వ్యక్తం చేస్తూ చాలా ఆవేశంగా మాట్లాడారు. చిల్లర కోసం, క్వార్టర్ మందుకు పడేవాళ్లు నాయకులని, వారిని మనం గొర్రెలా నమ్ముతున్నామన్నారు. 'నిజం మాట్లాడకూడదా? అధికార పార్టీ నేతల ఇసుక దోపిడీ, క్వారీలను కొల్లగొట్టడం, లిక్కర్ మాఫియా గురించి నేను పట్టించుకోలేదు. కానీ పంచాయతీ ల్యాండ్‌ను కబ్జా చేస్తుంటే చూడలేకపోయా. అందుకే నన్ను నీచంగా ట్రోల్ చేస్తున్నారు. నా భర్త కూడా వైసీపీనే. నన్ను ఇంత అసభ్యంగా ట్రోల్ చేస్తున్న వారిపై పార్టీ ఎటువంటి చర్యలు తీసుకుంది? ఇంత జరుగుతుంటే పార్టీకి ఎందుకు పనిచేయాలి? ఎందుకురా సామీ ఈ పార్టీకి వచ్చామనిపిస్తోంది. రేపు ఇలాంటి ఒక క్యాండిడేట్‌ను గెలిపించుకుంటే మన ఇంట్లో లేడీస్ బయట తిరిగే పరిస్థితులు ఉంటాయా? ఆలోచించండి' అంటూ ప్రజలను కోరారు. 'యథారాజా తథా ప్రజా అంటారు. రాజు ఎలా ఉంటాడో, ఆయన అనుచరులు కూడా అలాగే ఉంటారు' అంటూ ఆమె వ్యాఖ్యానించారు. ఇప్పటిదాకా జరిగింది చాలని, మనకు ఒక సరైన పాలకుడు కావాలని నీలావతి వీడియోలో అభిలాష వ్యక్తం చేశారు.

ఇంటర్ పరీక్షల్లో 1172 మంది గైర్హాజరు

చిత్తూరు (సెంట్రల్), మార్చి 14: ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు గురువారంతో ముగిశాయి. చివరి రోజున జరిగి కెమిస్ట్రీ, కామర్స్ పేపర్-1 పరీక్షలకు 17,018 మంది విద్యార్థులకు గాను 15842 మంది హాజరు కాగా, 1172 మంది గైర్హాజరైనట్లు డీఈవో సయ్యద్ మౌల తెలిపారు.

స్పెషల్ అసిస్టెంట్ జీపీగా సాంబశివుడు



చిత్తూరు లీగల్, మార్చి 14: స్పెషల్ అసిస్టెంట్ జీపీగా సీనియర్ న్యాయవాది సాంబశివుడును ప్రభుత్వం గురువారం నియమించింది. ఈయన మూడేళ్ళపాటు ఎస్టేట్ అబాలిషన్ యాక్ట్ 1948కు సంబంధించిన కేసులను, జేసీ, జిల్లా కోర్టులో ప్రభుత్వానికి సంబంధించిన కేసులను వాదించనున్నారు.

చెక్ బౌన్సు కేసుల్లో ఇద్దరికి జైలు శిక్ష

చిత్తూరు లీగల్, మార్చి 14: చెక్ బౌన్సు కేసుల్లో ఇద్దరికి న్యాయస్థానం ఆరునెలల జైలుశిక్ష విధించింది. చిత్తూరులోని చోళ మండల్ ప్రైవేటు ఫైనాన్స్‌లో తిరుపతికి చెందిన నాగరాజు 2012, జూన్‌నెలలో ట్రాక్టర్ కొనుగోలు కోసం రూ.4.46లక్షల రుణం తీసుకున్నాడు. ఇతడు కంపెనీకి రూ.3,04,000 చెక్ ఇచ్చాడు. ఆ చెక్ బౌన్సు కావడంతో కంపెనీవారు కోర్టును ఆశ్రయించారు. ఈ కేసు గురువారం మొబైల్ కోర్టులో వాయిదా ఉండగా, నాగరాజుపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి కీర్తన అతడికి ఆరునెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

● ఇదే కంపెనీలో పలమనేరుకు చెందిన వెంకటరమణ 2014 నవంబరులో రూ.4,53,000 రుణం తీసుకుని రూ.1,40,000 చెక్కు ఇచ్చాడు. చెక్కు బౌన్సు కావడంతో ఫైనాన్సు కంపెనీవారు కోర్టును ఆశ్రయించారు. ఈ కేసు గురువారం మొబైల్‌కోర్టులో వాయిదా ఉండగా, పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి కీర్తన అతడిపై నేరం రుజువు కావడంతో ఆరునెలల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

వైఎస్సార్ ఈబీసీ నేస్తం నిధుల జమ



చిత్తూరు, మార్చి 14: జిల్లాలో వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకం కింద 23,215 మందికిగాను రూ.34.82 కోట్ల చెక్కును జేసీ శ్రీనివాసులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గురువారం సీఎం జగన్ కర్నూలు జిల్లా బనగానిపల్లె నుంచి బటన్ నొక్కి నిధుల పంపిణీని ప్రారంభించారు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి, మేయర్ అముద తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐపై దాడి అంటూ వదంతులు

● అది నిజం కాదంటూ ఖండించిన సీఐ

● అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

రామకుప్పం, మార్చి 14: రామకుప్పం పోలీస్‌స్టేషను ఎదుటే ఎస్ఐపై ఇద్దరు యువకులు దాడి చేశారంటూ వదంతులు వచ్చాయి. వీటిని సీఐ తదితరులు ఖండించారు. వి.కోట మండలం దాసర్లపల్లెకు చెందిన వివాహితతో రామకుప్పం మండలం మణీంద్రం గ్రామానికి చెందిన ఓ యువకుడికి కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉంది. రామకుప్పంలో ఉంటున్న ఆమె.. పది రోజుల క్రితం ఇల్లు ఖాళీ చేసుకుని వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో ఆమెతో రామకుప్పానికి చెందిన యువకుడు జరిపిన సంభాషణ ఆడియో రికార్డింగ్‌ను కెంపసముద్రానికి చెందిన ఓ యువకుడు మణీంద్రంకు చెందిన యువకుడికి వాట్సాప్ ద్వారా పంపాడు. ఇదిలా వుండగా, గురువారం ఆమె రామకుప్పంలో ఉండగా ఆ యువకుడు గుర్తించి.. తనను మోసం చేశావంటూ ప్రశ్నిస్తూ ఆమెను పోలీస్‌స్టేషనుకు తీసుకొచ్చాడు. కొంతసేపటికే రామకుప్పం, కెంపసముద్రానికి చెందిన యువకులు అక్కడకు చేరుకున్నారు. రామకుప్పం, మణీంద్రంలకు చెందిన యువకులు ఘర్షణకు దిగారు. పెద్దయెత్తున అరుపులతో వారు కొట్టుకుంటుండగా స్టేషనులో ఉన్న ఎస్ఐ తమ సిబ్బందితో బయటకు వచ్చి వారిని విడదీసినట్లు సమాచారం. రామకుప్పానికి చెందిన యువకుడికి ఎస్ఐ మద్దతు పలుకుతున్నాడని భావించిన మణీంద్రంకు చెందిన యువకుడు, అతడి సోదరుడు ఎస్ఐపై దాడి చేశారంటూ రామకుప్పంలో వదంతులు వ్యాపించాయి. ఈ వదంతులను కుప్పం రూరల్ సీఐ ఈశ్వర్‌రెడ్డి, రామకుప్పం ఎస్ఐ శివకుమార్ ఖండించారు. అసలు పోలీస్‌స్టేషను ఎదుట ఘర్షణే జరగలేదన్నారు. అలాంటప్పుడు ఎస్ఐపై దాడి జరిగిందనడం అవాస్తమని వారు తెలిపారు. ఇటువంటి అసత్య ప్రచారాలు చేసేవారు ఎవరైనా సహించేది లేదని, అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

వివాహితను వేధిస్తున్న యువకుడిపై కేసు

రామకుప్పం, మార్చి 14: వివాహితను వేధిస్తున్న యువకుడిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. వి.కోట మండలం దాసార్లపల్లెకు చెందిన ఓ మహిళ, రామకుప్పం మండలం మణీంద్రంకు చెందిన మంజునాథ్ కొంతకాలంగా సహజీవనం సాగించేవారు. రామకుప్పంలో నివాసముంటున్న ఆమె.. కొన్ని రోజులుగా అతడికి దూరంగా ఉంటోంది. తన కోర్కె తీర్చాలంటూ తరచూ ఆమెను మంజునాథ్ వేధించేవాడు. దీనిపై ఆమె రామకుప్పం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మంజునాథ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పుంగనూరు బరిలో ముగ్గురు రామచంద్రులు

పుంగనూరు, మార్చి 14: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పుంగనూరు అసెంబ్లీ నుంచి ముగ్గురు రామచంద్రులు పోటీకి సిద్ధమయ్యారు. రెండో జాబితాలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి(చల్లా బాబు)ని గురువారం పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఇక, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసీపీ నుంచి.. బోడే రామచంద్ర యాదవ్ భారత చైతన్యయువజన పార్టీ తరపున బరిలోకి దిగనున్నారు.

నాలుగోసారి పెద్దిరెడ్డి

నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా పీలేరు నుంచి పుంగనూరు అసెంబ్లీకి వచ్చిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 2009, 2014, 2019లో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మరోమారు వైసీపీ అభ్యర్థిగా పోటీ చేయనున్నారు. గురువారం అధికారికంగా హనుమంతరాయదిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి వైసీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.



రెండో సారి చల్లా

రొంపిచెర్లకు చెందిన టీడీపీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి తొలిసారి 1989లో పీలేరు నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. ప్రస్తుతం టీడీపీ తరపునే అభ్యర్థి. అంటే రెండోసారి ఆయన పుంగనూరు నుంచి ఎన్నికల బరిలో దిగనున్నారు. ఈయన తాత సీకే.నారాయణ రెడ్డి, 1962లో సీపీఐ ఎమ్మెల్యే కాగా.. తండ్రి ప్రభాకర్‌రెడ్డి 1983, 1985లో పీలేరు ఎమ్మెల్యేగా గెలుపొందారు.



రెండోసారి రామచంద్రయాదవ్ పోటీ

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని లక్ష్యంగా చేసుకుని పాలు, పాడిరైతులకు అన్యాయం చేస్తున్నారని విమర్శలు చేస్తూ ముందుకు వెళుతున్న బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ పుంగనూరు నుంచి రెండోసారి ఎన్నికల్లో పోటీకి దిగనున్నారు. గత ఎన్నికల్లో ఈయన జనసేన నుంచి పోటీ చేశారు. కాగా, గురువారం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా చల్లా బాబును ఖరారు చేయడంతో బీసీవైపీ ఒంటరిగా పోటీకి రంగం సిద్ధం చేసుకుంది. ఎన్నికల పొత్తు కుదరకపోవడంతో బీసీవైపీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ పుంగనూరులో పోటీ చేయనున్నారు.





టీడీపీ ఫ్లెక్సీల చించివేత

● పోలీసులకు నేతల ఫిర్యాదు

గంగాధరనెల్లూరు, మార్చి 14: మండలంలోని బాలగంగనపల్లె పంచాయతీ మేనాటంపల్లె బస్టాప్ వద్ద టీడీపీ ఫ్లెక్సీలను బుధవారం రాత్రి వైసీపీ అల్లరిమూకలు చించేశాయని, దీనిపై అప్పటికప్పుడే డయల్ 100కి స్థానిక టీడీపీ నేతలు ఫోన్‌చేసి ఫిర్యాదు చేశారు. టీడీపీ అభ్యర్థి డాక్టర్ థామస్ బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, టీడీపీ సూపర్ సిక్స్ పథకాలపై విజం, బాలగంగనపల్లె పంచాయతీల్లో గురువారం పర్యటన ఖరారు చేశారు. అందులో భాగంగా బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఈ రెండు పంచాయతీల్లో వివిధ గ్రామాల వద్ద ఫ్లెక్సీలు, జెండాలు, తోరణాలను స్థానిక నేతలు కట్టి సిద్ధం చేశారు. అయితే, బుధవారం రాత్రి కొందరు అల్లరి మూకలు మేనాటంపల్లె రెండు ఫ్లెక్సీలను చించేశారు. అదే సమయానికి ఆ రహదారిలో వెళ్లిన టీడీపీ నేతలు గుర్తించి వెంటనే డయల్ 100కిఫోన్‌చేసి ఫిర్యాదుచేశారు. ఇద్దరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని టీడీపీ ఫ్లెక్సీలను చించేసినవాటిని మొబైల్ ఫోన్లల్లో ఫొటోలు తీసుకుని ఉన్నతాధికారులకు నివేదిస్తామని పేర్కొన్నారు. ఈసంఘటనపై అనుమానం ఉన్న వ్యక్తులపై ఫిర్యాదుచేయాలని పోలీసులు కోరగా, థామస్ కార్యక్రమం అయినతర్వాత ఫిర్యాదు చేయనున్నట్లు నేతలు పోలీసులకు వివరించారు.

ఎన్నికల షెడ్యూల్ వచ్చిన రోజు నుంచే

అందరూ విధులకు సిద్ధం కండి

● అధికారులకు కలెక్టర్ సూచన

చిత్తూరు కలెక్టరేట్, మార్చి 14: ఎన్నికల షెడ్యూల్ వచ్చిన రోజు నుంచే ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్, వీఎస్టీ టీమ్స్‌తో పాటు మిగిలిన బృందాల్లోని ఉద్యోగులందరూ ఎన్నికల విధులకు సిద్ధంకావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షన్మోహన్ సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జేసీ శ్రీనివాసులు, డీఆర్వో పుల్లయ్యతో కలసి ఆయన నోడల్ ఆఫీసర్లతో వివిధ బృందాల నియామకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా అన్ని విభాగాల బృందాలను సిద్ధం చేయాలని, వారికి కేటాయించిన అసిస్టెంట్ల పేర్లతో కూడిన ఉత్తర్వులను విడుదల చేయాలని డీఆర్వోను ఆదేశించారు. జిల్లా పరిధిలో సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని, వాటికి వీడియో కవరేజ్ చేయించాలన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివయ్య, భవాని, డ్వామా పీడీ ఎస్. రాజశేఖర్, డీఈవో దేవరాజులు, ఆర్‌డబ్ల్యూ ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, డీటీసీ గంగనిరంజన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

గైర్హాజరైన పీవో, ఏపీవోలకు మరో అవకాశం

చిత్తూరులోని ఎన్నికల శిక్షణ తరగతులకు బుధ, గురువారాల్లో గైర్హాజరైన పీవో, ఏపీవోలకు మరో అవకాశం కల్పిస్తున్నామని కలెక్టర్ షన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. వారు శుక్ర, శనివారాల్లో చిత్తూరులో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు విధిగా హాజరుకావాలని పేర్కొన్నారు. అప్పుడూ గైర్హాజరైతే వారిపై ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు చేపడతామని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి: జేసీ

ప్రతి ఉద్యోగి రాజకీయ పార్టీలకు అతీతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలని, లేకుంటే వేటు తప్పదని జేసీ శ్రీనివాసులు హెచ్చరించారు. చిత్తూరులోని పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో వేర్వేరుగా శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. రెండో రోజైన గురువారం శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణ కోసం సెక్టోరల్ అధికారుల ద్వారా తగిన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఉద్యోగి విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. వైద్యాధికారులు ఇచ్చిన సూచనల మేర ఎన్నికల విధుల నుంచి కొందరికి మాత్రమే మినహాయింపులు ఇచ్చామని, మిగిలిన వారందరూ విధిగా పాల్గొనాల్సి ఉంటుందని చెప్పారు. గతంలో నిర్వహించిన ఎన్నికలకు భిన్నంగా ఈసారి సార్వత్రిక ఎన్నికల విధివిధానాలు ఉన్నాయని, ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానంతో సవరించిన విధానాలను ఎన్నికల విధుల్లో అవలంబించాల్సి ఉంటుందని చెప్పారు.

అమ్మ అలక చూడతరమా!



● వైభవంగా ఆదిదంపతుల పల్లకిసేవ

శ్రీకాళహస్తి, మార్చి 14: శ్రీకాళహస్తీశ్వరుడి శివరాత్రి ఉత్సవాల్లో గురువారం పల్లకి సేవ వైభవంగా జరిగింది.గంగాదేవిని వివాహమాడాడని తెలిసి అలకబూనిన ఆదిశక్తిని బుజ్జగించేందుకు పరమశివుడు ప్రయత్నించడమే ఈ సేవలో ప్రధానాంశం. తొలుత ఆలయంలోని అలంకార మండపంలో ఉత్సవమూర్తులను అలంకరించి వాహన మండపం వద్ద పల్లకీలలో ఆశీనులను చేసి పురవీధుల్లో ఊరేగించారు. జ్ఞానప్రసూనాంబ దేవి పల్లకిలో ఆశీనురాలై ఎదురుగా వున్న దర్పణంలో భక్తులకు దర్శనమిచ్చారు. సౌందర్య లహరి అయిన ఆదిశక్తి అలకలోనూ అద్వితీయమైన తేజస్సుతో భక్తులకు దర్పణంలో దర్శనమిచ్చారు. కోలాట నృత్యాలు, నిప్పుతో విన్యాసాలు, డ్రమ్స్ వాయిద్యాలు, కేరళవాయిద్యాలు, బ్యాండు, వేషధారణలు, కీలుబొమ్మలు, అశ్వరథం, మహిషాసురమర్ధిని రథం, మంగళ వాయిద్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. శివనామస్మరణతో చతుర్మాడ వీధులు మార్మోగాయి. ఆలయ చైర్మన్ శ్రీనివాసులు,ఈవో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.శివరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం రాత్రి స్వామి, అమ్మవార్లకు ఏకాంత సేవ జరగనుంది. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా రద్దు చేసిన ఆర్జిత సేవలు శనివారం నుంచి యథావిధిగా అందుబాటులోకి రానున్నాయి.



దర్పణంలో జ్ఞానప్రసూనాంబ దర్శనం

తిరుపతిలో 'ఆరణి' కుంపటి

● కూటమి అభ్యర్థిపై భగ్గుమన్న జనసేన, టీడీపీ నేతలు ● ఇరుపార్టీల నేతల అత్యవసర భేటీ... వాడివేడిగా చర్చ

● పవన్‌కు స్వాగతం... లేదంటే స్థానికులకే టికెట్ ఇవ్వాలి...బయటి వారికిస్తే పనిచేయం

● జనసేన అధిష్ఠానానికి ఇరుపార్టీల అల్టిమేటం

తిరుపతి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరపున తిరుపతి అసెంబ్లీ అభ్యర్థిగా జనసేన నుంచీ చిత్తూరు సిట్టింగ్ వైసీపీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేరు ఖరారు కావడంతో తిరుపతిలో టీడీపీ, జనసేన పార్టీల నేతలు భగ్గుమన్నారు. రెండు పార్టీల శ్రేణులు సైతం తీవ్ర నిరుత్సాహానికి లోనయ్యాయి.గురువారం మధ్యాహ్నం నగరంలోని ఒక హోటల్లో అత్యవసరంగా భేటీ అయిన ఇరు పార్టీల నాయకులూ ఈ అంశంపై వాడివేడిగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తిరుపతిలో పవన్ కళ్యాణ్ పోటీ చేసినా, ఆయన ఎవరికి టికెట్ ఇచ్చినా క్షేత్రస్థాయిలో పనిచేయాల్సింది తామేనన్నారు. తిరుపతిలో పోటీ చేయడానికి పవన్ కళ్యాణ్‌ను ఆహ్వానించారు. ఆయన గెలుపుకోసం శాయశక్తులా కలసి పనిచేస్తామన్నారు. ఆయన కాకుంటే తిరుపతి నియోజకవర్గానికి చెందిన ఎవరికి టికెట్ ఇచ్చినా కష్టపడి గెలుపునకు కృషి చేస్తామన్నారు. అలా కాకుండా తిరుపతి స్థానికుల ఆత్మగౌరవం దెబ్బతీసేలా బయటి వ్యక్తిని అభ్యర్థిగా నిర్ణయిస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. తిరుపతి జనసేన అభ్యర్థిగా ఖరారైన అరణి శ్రీనివాసులు సాంకేతికంగా ఇప్పటికీ చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే అని, అధికార పార్టీలో ఎమ్మెల్యేగా వున్న వ్యక్తికి తిరుపతిలో ఎలా టికెట్ ఇచ్చారని ప్రశ్నించారు. చిత్తూరులో ఆరణి శ్రీనివాసులు అవినీతి, అక్రమాలపై చంద్రబాబు మొదలుకుని లోకేశ్ దాకా బహిరంగసభల్లో ఆరోపణలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి గెలుపుకోసం ఇపుడు తామంతా కృషి చేయాలా అని ప్రశ్నించారు. అసలు చిత్తూరులో వైసీపీకే పనికి రాని వ్యక్తి తిరుపతిలో మనకెలా పనికొస్తాడని నిలదీశారు. చిత్తూరులో పనికిరాడనే కదా వైసీపీలో టికెట్ ఇవ్వంది అని ప్రశ్నించారు. జనసేనలో చేరినప్పటికీ శ్రీనివాసులుకు ఇప్పటికీ వైసీపీ ముఖ్యనేతలతో వ్యాపార సంబంధాలు కొనసాగుతూనే వున్నాయని ఆరోపించారు. అతడికోసం పనిచేసేది లేదంటూ మూకుమ్మడిగా తేల్చి చెప్పారు. తిరుపతి నుంచీ పోటీకి పవన్ కళ్యాణ్‌ను ఆహ్వానిస్తున్నామని, ఆయన కాకుంటే స్థానికులకే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానికేతరుడైన అరణి శ్రీనివాసులును కూటమి అభ్యర్థిగా ప్రచారం చేయనివ్వబోమని, అసలు తిరుపతిలోనే అడుగుపెట్టనివ్వబోమని హెచ్చరించారు. టీడీపీ, జనసేన పార్టీల అధిష్ఠానాలు తిరుపతి స్థానికుల ఆత్మగౌరవాన్ని అర్థం చేసుకుని అభ్యర్థి నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీడీపీ ఆశావహుడు ఊకా విజయ్‌కుమార్, టీడీపీ ముఖ్య నేతలు ఆర్సీ మునికృష్ణ, ముబ్బు దేవనారాయణరెడ్డి, పులిగోరు మురళి, జేబీ శ్రీనివాస్, దంపూరి భాస్కర్ యాదవ్, పుష్పావతి యాదవ్, మహేష్ యాదవ్, ఆర్సీ శ్రీనివాసులు, కంకణాల రజనీకాంత్ నాయుడు, ఆనంద్ యాదవ్, జనసేన జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, నియోజకవర్గ ఇంచార్జి కిరణ్ రాయల్, ముఖ్యనేత రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తిరుపతిలో ఆరణి శ్రీనివాసులు గో బ్యాక్ అంటూ ఫ్లెక్సీలు

గోబ్యాక్ అంటూ ఫ్లెక్సీలు

తిరుపతిలోని పలు ప్రాంతాల్లో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గోబ్యాక్ అంటూ ఆయన ఫొటో ముద్రించిన ఫ్లెక్సీలు వెలిశాయి. ప్రధాన కూడళ్ళలో వీటిని జనసేన శ్రేణులే ఏర్పాటు చేయడం గమనార్హం.

నేడు తిరుపతికి రానున్న శ్రీనివాసులు

తిరుపతికి శుక్రవారం ఉదయం ఆరణి శ్రీనివాసులు రానున్నారు.8గంటలకు కపిలతీర్థంలోని సుబ్రమణ్యస్వామి ఆలయంలో పూజలు చేసి తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి చేరుకుని పూజలు చేసి టీడీపీ,జనసేన నేతలను కలవనున్నట్టు తెలిసింది. పలువురు టీడీపీ నేతలను ఫోన్లో సంప్రదించి శుక్రవారం నేరుగా కలిసి మాట్లాడతానని చెప్పినట్టు తెలిసింది.నిజానికి శుక్రవారం తిరుపతిలో స్థానికుల ఆత్మగౌరవ సమావేశం నిర్వహించి, రెండు పార్టీల అధిష్ఠానాలకూ స్థానికుడినే అభ్యర్థిగా నిరణయించమని కోరుతూ స్పష్టమైన సందేశం ఇచ్చేందుకు టీడీపీ, జనసేన నేతలు నిర్ణయించారు.అయితే గురువారం రాత్రి పార్టీల అధిష్ఠానాల నుంచి వచ్చిన సూచనలతో ఈ సమావేశాన్ని వాయిదా వేసుకున్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు, మార్చి 14: జిల్లాలో అపరిశుభ్ర వృత్తుల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుకుంటున్న వారికి ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా సాంఘిక సంక్షేమం, సాధికారిత అధికారిణి రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులకు కుటుంబ వార్షిక ఆదాయంతో పనిలేదన్నారు. డే స్కాలర్ విద్యార్థులకు ఏడాదికి రూ.3వేలు, వసతి భవనంలో ఉండే వారికి రూ.8వేల ఉపకార వేతనాన్ని మంజూరు చేస్తామన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి అర్హులైన విద్యార్థులు సంబంధిత సచివాలయంలో వచ్చే నెల 10వ తేదీ లోపు నవశకం లాగిన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సంబంధిత ఎంపీడీవోలు, కమిషనర్లు లబ్ధిదారులను ఏప్రిల్ 20వతేదిలోపు ఎంపిక చేసి సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయానికి పంపాలని ఆమె కోరారు.

తిరుమలలో ఎన్ఎస్‌జీ

తిరుమల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): తిరుమలకు కట్టుదిట్టమైన భద్రతను కల్పించడంలో భాగంగా గురువారం సాయంత్రం ఎన్ఎస్‌జీ (నేషనల్ సెక్యూరిటీ గార్డ్) బృందాలు చేరుకున్నాయి. శ్రీవారి దర్శనార్థం ప్రముఖులతోపాటు వేలాది మంది భక్తులు తిరుమలకు వస్తుంటారు. వారికి భద్రత పెంచడం కోసం టీటీడీ కొన్ని రోజుల క్రితం హోం శాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే తిరుమల భద్రత విషయంలో ఎన్ఎస్‌జీని భాగస్వామ్యం చేశారు. మాక్‌డ్రిల్ నిమిత్తం ఎన్ఎస్‌జీ బృందాలు గురువారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నాయి. శ్రీవారిసేవా సదన్ వద్ద సమావేశమై యాక్షన్ ప్లాన్‌పై చర్చించారు. ఆక్టోపస్, పోలీస్, విజిలెన్స్ విభాగాలతో కలిసి అర్ధరాత్రి ఆలయం వద్ద డ్రిల్ నిర్వహించనున్నారు.



సేవాసదన్ వద్ద ఎన్ఎస్‌జీ సిబ్బంది

జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు కుప్పం విద్యార్థుల ఎంపిక


టైర్ ట్యూబ్‌తో తయారు చేసిన షూతో విద్యార్థులు, గైడ్

కుప్పం, మార్చి 14: గంగవరంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ మానక్ పోటీలలో కుప్పం పట్టణం కొత్తపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్.రాహుల్, లింగేశ్వరన్ ప్రదర్శించిన 'వేస్ట్ వీల్ ట్యూబ్స్' ప్రాజెక్టు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ప్రస్తుతం ఆర్.పేట ఉన్నత పాఠశాలలో టీచర్‌గా ఉన్న శ్యామలగీత వారికి గైడ్‌గా వ్యవహరించారు. పర్యావరణ కాలుష్యంపై అవగాహన పెంపొందించే ఈ ప్రాజెక్టు కేంద్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంపట్ల పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులను, వారికి గైడ్‌గా వ్యవహరించిన టీచర్ శ్యామలగీతను అభినందించారు.

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి


పదోతరగతి విద్యార్థినులతో ఉపాధ్యాయులు

బైరెడ్డిపల్లె, మార్చి 14 : పదోతరగతి పరీక్షల్లో విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈవో సాయిలీల ఆకాంక్షించారు. స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థినుల వీడ్కోలు సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఓం ఆకారాన్ని తీర్చిదిద్ది విద్యార్థినులు కొవ్వొత్తులు వెలిగించి సరస్వతీదేవి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. హెచ్ఎం గౌహర్‌సుల్తానా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలకు ఎదగాలి


విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న దాత

రొంపిచెర్ల, మార్చి 14: పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని తహసీల్దార్ ఎస్.మోహిముద్దీన్, ఎంఈవో ఇందిర సూచించారు. గురువారం రొంపిచెర్ల మోడల్ స్కూల్‌లో పదోతరగతి పిల్లల వీడ్కోలు సమావేశం జరిగింది. పాఠశాలలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో ప్రావీణ్యత కనబరచిన పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా దాత మునిరాజశర్మ పదోతరగతి విద్యార్థులకు అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు బహూకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈఆర్‌బి సరళ, ఎంఈవో శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



మాట్లాడుతున్న ఎంఈవో శిద్దరామయ్య

కల్లూరు, మార్చి 14: టెన్త్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించాలని ఎంఈవోలు శిద్దరామయ్య, పోకల తాతయ్య తెలిపారు. కల్లూరు ఉన్నత పాఠశాలలో గురువారం హెచ్ఎం శ్రీవాణి అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవం, టెన్త్ వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ముందుగా జ్ఞాన సరస్వతి ఆలయంలో పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎస్‌పీడీసీఎల్ విశ్రాంత పరిపాలనాధికారి యర్రయ్య మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

గొరివిమాకులపల్లెలో టీడీపీ ప్రచారం



రామకుప్పం, మార్చి 14: మండల పరిధి గొరివిమాకులపల్లెలో గురువారం టీడీపీ శ్రేణులు పార్టీ అధినేత చంద్రబాబు తరపున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అయిదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలను ప్రకటించి వారిలో భరోసా నింపారన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పత్రనారాయణాచారి, తెలుగుయువత మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు విశ్వనాథ్, వెంకటాచలం, క్లస్టర్ ఇన్‌చార్జ్ మహ్మద్‌రఫీ, నేతలు కృష్ణానాయక్, మనోహర్, గిరిదాసు, రామలింగారెడ్డి, రామిరెడ్డి, భీమన్న పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు

శాంతిపురం, మార్చి 14 : వైసీపీ పాలనలో మహిళలకు రక్షణకు కరువైందని కుప్పం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు అనుసూయ, మండల అధ్యక్షురాలు శ్యామల, జిల్లా ఉపాధ్యక్షురాలు సుగుణమ్మ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో మండల తెలుగు మహిళలతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. వైసీపీలో మంత్రుల దగ్గర నుంచి కార్యకర్త వరకు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడమేనన్నారు. ఇందుకు నిదర్శనం మెరసనపల్లె పంచాయతీ వైసీపీ సర్పంచ్ జగదీష్ భార్య నీలావతిపై వైసీపీ నాయకులు సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టడమేనన్నారు. వైసీపీ సర్పంచ్ భార్యకే ఇలాంటి పరిస్థితి ఉంటే సామాన్య మహిళల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. తెనాలిలో గీతాంజలి చనిపోతే అది ప్రతిపక్షంపై నింద వేయడం ఏమిటని ప్రశ్నించారు. దగ్గర్లోనే వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

నేడు రాయలపేటలో అమర్ పర్యటన

పెద్దపంజాణి, మార్చి 14: మండలంలోని రాయలపేట పంచాయతీలో శుక్రవారం మాజీ మంత్రి అమరనాథరెడ్డి పర్యటన ఉంటుందని మండల టీడీపీ అధ్యక్షుడు ఆనందకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారన్నారు. టీడీపీ, జనసేన శ్రేణులు పాల్గొనాలని సూచించారు.

రేపు లోక్ అదాలత్

పలమనేరు, మార్చి14: స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జడ్జి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పలమనేరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సైకో పాలనను అంతం చేద్దాం : అమర్


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి అమరనాథ రెడ్డి

పలమనేరు, మార్చి14 : టీడీపీ, జనసేన, బీజేపీ ఐక్యతతో పనిచేసి రాష్ట్రంలో సైకో పాలనను అంతం చేద్దామని మాజీ మంత్రి అమరనాథరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పలమనేరు టీడీపీ కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతో అందరూ కలవడానికి కారణం పవన్ కళ్యాణ్ అన్నారు. పవన్ ఏమీ ఆశించి రాజకీయాలు చేయడం లేదన్నారు. ఆయన తీసుకొన్న నిర్ణయాలు చూస్తే తమకు కేటాయించిన సీట్లలో మూడింటిని బీజేపీ కలిశాక త్యాగం చేసిన వ్యక్తి పవన్ అన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం వచ్చే వరకు కృషి చేయాలన్నారు. మీ అభ్యర్థిగా నన్ను గెలిపించాలని కోరారు. జనసేన నాయకులు చైతన్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అమరనాథరెడ్డిని గెలిపించడానికి జనసేన కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. బీజేపీ పట్టణ కన్వీనర్ తాతయ్యనాయుడు మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా ఐక్యతతో పనిచేసి అమరనాథరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చైతన్య, నియోజకవర్గ నాయకులు పూలచైతు, అరుణ్, హరీష్, చందు బాబు , టీడీపీ నాయకులు అమ్ములు, శ్రీధర్, గిరిధర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరులో టీడీపీ జెండా ఎగరాలి : చల్లా


చల్లాబాబుకు మిఠాయిలు తినిపిస్తున్న టీడీపీ కార్యకర్తలు

రొంపిచెర్ల/కల్లూరు : పుంగనూరు నియోజకవర్గంలో తెలుగుదేశం విజయం సాధించి జెండా ఎగరాలంటే మీ అందరి సహకారం కావాలని టీడీపీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి కోరారు. గురువారం పుంగనూరు టీడీపీ అభ్యర్థిగా చల్లా రామచంద్రారెడ్డి పేరు ప్రకటన రావడంతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చల్లాబాబు ఇంటికి వచ్చి మిఠాయిలు తినిపించి సంతోషం వ్యక్తం చేశారు. రొంపిచెర్ల క్రాస్, పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలో, చల్లాబాబు ఇంటి వద్ద పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. అలాగే పులిచెర్ల మండలం కల్లూరు, ఎల్లంకివారిపల్లిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. నాలుగురోడ్ల కూడలిలో టపాకాయలు పేల్చి స్వీట్లు తినిపించుకున్నారు.

పుంగనూరు : పుంగనూరు టీడీపీ అభ్యర్థిగా చల్లా రామచంద్రారెడ్డిని అధిష్ఠానం ప్రకటించడంతో గురువారం పట్టణంలో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఎన్టీఆర్ సర్కిల్‌లో నాయకులు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు మాధవరెడ్డి, సీవీరెడ్డి, గిరిబాబు, సుహేల్ బాషా, దేశాది ప్రకాశ్, గంగాధర్, రాఘవ, రాజశేఖర్, రామయ్య, చంద్ర, ప్రసాద్, రమణ, రెడ్డెప్ప, సద్దాంహుసేన్, ప్రసాద్‌స్వామి, ఇమ్రాన్,సుబ్బన్న, కుమార్, జనసేన నాయకులు చిన్నారాయులు, విరూపాక్షి, నరేశ్‌రాయల్, చైతన్యరాయల్, శ్రీనివాసులు, బీజేపీ నాయకులు నానబాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే పల్లె ప్రగతి సాధ్యం : గౌనివారి


కరపత్రాలు పంచుతున్న గౌనివారి శ్రీనివాసులు, ఇతర టీడీపీ నేతలు

శాంతిపురం,మార్చి14: టీడీపీ అధినేత చంద్రబాబుతోనే పల్లెప్రగతి సాధ్యపడుతుందని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేశ్‌బాబు, నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్, మండల టీడీపీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ్‌నాయుడు అన్నారు. గురువారం మండలంలోని గుంజార్లపల్లె పంచాయతీ పరిధి గ్రామాల్లో టీడీపీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంచారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు సమకూర్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో అక్రమాలు, అరాచకాలు, దాడులు, ప్రశ్నించే ప్రతి ఒక్కరిపైన కేసులు పెట్టి భయపెట్టడం తప్ప అభివృద్ధి జాడేలేదన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు విశ్వనాథ్, నాగరాజు, విజయరామిరెడ్డి, చంద్రశేఖర్, ఆంజనేయరెడ్డి, ఆర్ఎస్ మణి, ఏఎంసీ నాగరాజు, బాలు, వెంకటరమణబాబు, నారాయణరెడ్డి, చలపతి, బసవరాజు, గంట్లప్ప, రాజేంద్ర, సుబ్రమణ్యం, రవి, శివకుమార్, గిరిధర్, రమేష్, హరినాథ్‌రెడ్డి, మురళి, గోపాల్, శివశంకర్, రాజ, గోవిందరాజులు, తెలుగు మహిళ అధ్యక్షురాలు శ్యామల, ప్రధాన కార్యదర్శి రూప, పాలారాణి, సరిత, అనుసూయ, సుగుణమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం



బంగారునత్తంలో జనసేన జెండా ఆవిష్కరణ, వి.కోటలో అన్నదానం చేస్తున్న జనసైనికులు

కుప్పం రూరల్, మార్చి 14: మండలంలోని బంగారునత్తంలో గురువారం జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నరేశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అక్కడే పార్టీ జెండాను ఆవిష్కరించారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ పీఎస్.మునిరత్నం మాట్లాడుతూ చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజారిటీ సాధనకోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతిపురం : స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ ఆవిర్భావ వేడుకలను జరుపుకొన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి గెలుపునకు కృషి చేయాలని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కిషోర్ పిలుపునిచ్చారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వేణు, నవీన్‌కుమార్, సురేష్, సుబ్రమణ్యం, ధనుష్, చంద్రశేఖర్, మహిళలు కుసుమ, బ్రాహ్మణి, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు రూరల్ : జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక దోబీకాలనీలోని వృద్ధాశ్రమంలో కేక్‌కట్ చేసి అన్నదానం చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం జనసైనికులు పని చేస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పగడాల రమణ, విరూపాక్షి, నరేశ్‌రాయల్, చైతన్యరాయల్, శ్రీనివాసులు, టీడీపీ నాయకులు మాధవరెడ్డి, పోలీస్‌గిరి, ఆసూరిబాలాజీ, సుహేల్‌బాషా, సద్దాహుసేన్, ప్రసాద్‌స్వామి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వి.కోట : వి.కోటలో జనసైనికులు గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి అక్కడే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఏఎంసీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, జనసేన నాయకులు రెడ్డి భాస్కర్, సోమశేఖర్, బాబు, షణ్ముగం, సుబ్రమణ్యం, విజయ్‌కుమార్, అయాజ్‌బాష, ధనుంజయగౌడ, బాలసుబ్రమణ్యం, కళ్యాణ్‌కుమార్, ఉదయ్‌కుమార్, సురేష్ పాల్గొన్నారు.

కుప్పంలో మైనారిటీ నాయకుల ప్రచారం

కుప్పం, మార్చి 14: కుప్పం పట్టణంలో గురువారం టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు గాజుల ఖాదర్‌బాషా మైనారిటీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించడం, ప్రభుత్వ ఆస్తులను కూలదోయడమే జగన్ పాలనగా సాగిందని విమర్శించారు. కుప్పంలో చంద్రబాబును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ సెల్ నాయకులు సర్దార్, అన్సర్, గని, మునాఫ్, అప్పు, సల్మాన్, ఇమ్రాన్, వాజిద్, జావిద్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం సీజ్



కుప్పం, మార్చి 14:కుప్పం-కెంపాపురం మార్గంలో గుడికొత్తూరు క్రాస్ వద్ద గురువారం ఎక్సైజ్ సీఐ సృజన్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించి అనుమానాస్పదంగా ఉన్న కారును గుర్తించి ఆపారు. అందులో సుమారు రూ.లక్ష విలువ కలిగిన 259 లీటర్ల కర్ణాటక మద్యం గుర్తించి సీజ్ చేశారు. ఇందుకోసం ఉపయోగించిన కారును కూడా జప్తు చేశారు. అయితే కారులో ఉన్న వ్యక్తులు పరారయ్యారు. ఈ తనిఖీలలో ఎక్సైజ్ ఎస్ఐ అన్వేష్, హెడ్ కానిస్టేబుళ్లు నాగరాజు, శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు ఉమామహేశ్, దేవేంద్ర, మధు, రఘు పాల్గొన్నారు. చురుకుగా వ్యవహరించిన కానిస్టేబుల్స్ మహేష్, దేవేంద్రలకు ఉన్నతాధికారులు క్యాష్ రివార్డులు అందజేశారు.

బీసీవైపీ చీరలను వైసీపీ పంపిణీ చేయడం సిగ్గుచేటు

పుంగనూరు రూరల్ , మార్చి14: బీసీవై పార్టీకి చెందిన చీరలను వైసీపీ నాయకులు దొంగలించి పంపిణీ చేయడం సిగ్గుచేటని ఆ పార్టీ నాయకులు సాంబమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్. హరినాథరెడ్డి ఆరోపించారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ 2020 జనవరిలో సంక్రాంతి సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేయడానికి బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ సిద్ధమైతే వైసీపీ ప్రభుత్వం అడ్డుకుని వాటిలో కర్ణాటక మద్యం పెట్టి పోలీసులచే సీజ్ చేశారని మండిపడ్డారు. అదే చీరలను వైసీపీ నాయకులు సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో మహిళలకు అందివ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఆ చీరలు మంత్రి పెద్దిరెడ్డికి చెందినవైతే రాజనాలబండ, కాణిపాకంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. బీసీవై పార్టీ నాయకులు ఆనంద్, హరియాదవ్, కిరణ్, గిరిబాబు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చాలని నిరసన



బైరెడ్డిపల్లె, మార్చి 14: మండలంలోని పాతపేటలో తాగునీటి సమస్య తీర్చాలని గురువారం మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. రెండు నెలలుగా తమకు తాగునీరు సక్రమంగా సరఫరా చేయడంలేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రక్షితబోరులో నీరువున్నా సరఫరా చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి తాగునీరు సక్రమంగా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు. నీటి సమస్యను పరిష్కరించడానికి వెంటనే చర్యలు తీసుకుంటామని గ్రామ కార్యదర్శి మహిళలకు హామీ ఇచ్చారు.

తాగునీటి కోసం రగడ

బైరెడ్డిపల్లె, మార్చి 14 : మండలంలోని గోపాలపురంలో గురువారం తాగునీటి కోసం ఇరువర్గాల వారు ఘర్షణపడి పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. రక్షిత బోరు నుంచి సరఫరా అవుతున్న తాగునీటిని కొంతమంది మాత్రమే వినియోగించుకుంటున్నారని, దీంతో తమ ప్రాంతానికి నీరు రాకుండా అడ్డుకుంటున్నారని ఒక వర్గం ఆరోపిస్తున్నారు. రక్షతబోరు నుంచి పైప్‌లైన్ వేసినా ఉద్దేశపూర్వకంగా కొందరు నీటిసరఫరాలో ఇబ్బందులు కల్పిస్తూ అడ్డుతగులుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ పోలీసులను ఆశ్రయించారు.

గిరిజనులకు ఇళ్ల పట్టాల పంపిణీ



గంగవరం, మార్చి 14 : కీలపట్ల పంచాయతీ కుయ్యవంక అటవీ ప్రాంతంలో నివశించే పలు కుటుంబాలకు మంత్రి రామచంద్రారెడ్డి గురువారం ఇంటిపట్టాలను పంపిణీ చేశారు. పుంగనూరు మేలందొడ్డిలో జరిగిన ఓ కార్యక్రమంలో 18 మంది గిరిజనులకు ఇళ్లనిర్మాణం కోసం పట్టాలు మంజూరు చేశారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి చైతన్యకుమార్‌రెడ్డి, ఎఫ్ఆర్ఓ శివన్న, భాస్కర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల బైండోవర్

రామకుప్పం, మార్చి 14: రామకుప్పం పోలీసులు గురువారం టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పత్రనారాయణాచారిని డిప్యూటీ తహసీల్దారు ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులను అడ్డుపెట్టుకుని వైసీపీ పాలకులు టీడీపీ నేతలు, కార్యకర్తలను ఎన్ని విధాలుగా ఇబ్బందులు పెట్టినా ఎవరూ వెనకడుగు వేసే ప్రసక్తేలేదని తెలిపారు.

టీడీపీ ఆర్థికసాయం

రామకుప్పం, మార్చి 15: మండలంలోని 89పెద్దూరు పంచాయతీ ఆరిమానిపెంటకు చెందిన టీడీపీ అభిమాని సాకమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి గజేంద్ర, మాజీ సర్పంచు కామరాజనాయక్, నేతలు ప్రకాష్, కదిరప్ప, యువరాజులు సాకమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబసభ్యులకు పార్టీ తరపున రూ.10వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు.

మాజీ సర్పంచుకు గాయాలు

సోమల, మార్చి 14: సోమల-కందూరు మార్గంలో ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో కందూరు మాజీ సర్పంచు పగడాల కృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. కందూరు నుంచి బీసీ కాలనీ వైపు ద్విచక్రవాహనంలో వెళుతున్న కృష్ణయ్యను నవాబ్‌పేట నుంచి ద్విచక్రవాహనంలో వేగంగా వస్తున్న యువకుడు ఢీకొన్నాడు. దీంతో గాయపడ్డ కృష్ణను తిరుపతి రుయాకు తరలించారు.

అయోధ్యకు తరలిన రామ భక్తులు

సోమల, మార్చి 14: సోమల మండలం నుంచి 20 మంది భక్తులు అయోధ్యలోని రామ జన్మభూమికి గురువారం ప్రత్యేక బస్సులో తరలి వెళ్లారు. ముందుగా వారు స్థానిక రామాలయం, ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. అర్చకుడు పాగొండ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఈ యాత్ర చేపట్టారు.

టీడీపీ ప్రచార రథాల ప్రారంభం



కుప్పం, మార్చి 14: కుప్పంలో టీడీపీ ప్రచార రథాలను గురువారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీఎస్.మునిరత్నం ప్రారంభించారు. అనంతరం కంచర్ల స్వయంగా ప్రచార రథం నడిపారు. వారు మాట్లాడుతూ చంద్రబాబుకు లక్ష ఓట్లు మెజారిటీయే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైనిక పాఠశాలకు విద్యార్థుల ఎంపిక

పుంగనూరు రూరల్, మార్చి14: సైనిక పాఠశాలకు 45 మంది విద్యార్థులు ఎంపికైనట్టు కృష్ణారెడ్డి శ్రీచైతన్య చిల్డ్రన్స్ అకాడమి ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. తమ పాఠశాల నుంచి 60మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 45మంది అర్హత సాధించినట్లు తెలిపారు. 300 మార్కులకు గాను పాఠశాల విద్యార్థి శ్రేష్ట 274మార్కులు, తిష్యకేత్ 255, చార్వి 232, కుశల్‌ప్రీతమ్‌రెడ్డి 230, జ్యోతిష్‌రెడ్డి 226, లేఖ్య 222, సాహితి 208,తేజశ్రీ 203 మార్కులు సాధించినట్లు వివరించారు.

విద్యా సామగ్రి పంపిణీ

వి.కోట, మార్చి 14: జవ్వునిపల్లె పంచాయతీ కె.నక్కనపల్లె ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన మంజునాథ్ రూ. 80 వేల విలువైన విద్యాసామగ్రిని వితరణ చేశారు. తాను చదువుకున్న పాఠశాలకు కంప్యూటర్లు, ప్రింటర్, కుర్చీలు, వాటర్ ట్యాంకు, బీరువా తదితర వస్తువులను గురువారం ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. అదేవిధంగా పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లోకేష్, కార్యదర్శి మంజునాథ్, కోశాధికారి శబరీష్, ఇతర సభ్యులు మోహన్‌రెడ్డి, వినయ్, సాదాత్, భవానీభాస్కర్, నగేష్, జగదీష్ తదితరులు ఉన్నారు.

టీడీపీ నేత కుటుంబానికి పరామర్శ

పెద్దపంజాణి, మార్చి14: పెద్దవెలగటూరుకు చెందిన టీడీపీ నాయకుడు నాగరాజురెడ్డి తండ్రి కృష్ణారెడ్డి(68) మూడు రోజులక్రితం మృతి చెందాడు. గురువారం పార్టీ నాయకులతో కలసి మాజీ మంత్రి అమరనాథరెడ్డి నాగరాజురెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట శ్రీరాములు, మురహరిరెడ్డి, మోహన్‌రెడ్డి, వేమారెడ్డి, భానుప్రతాప్‌రెడ్డి, రామక్రిష్ణ, సుబ్రమణ్యం, నాగరాజ, చంద్రశేఖర్ ఉన్నారు.

నేడు పులిచెర్లలో చల్లా పర్యటన

రొంపిచెర్ల/కల్లూరు, మార్చి 14: పులిచెర్ల మండలం దేవళంపేట, పాళెం పంచాయతీల్లో శుక్రవారం, శనివారాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పుంగనూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం రొంపిచెర్ల టీడీపీ కార్యాలయంలో ఆయన పులిచెర్ల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయకులు ధనంజయనాయుడు, ప్రకాష్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, మురళీనాయుడు, గుణశేఖర్‌నాయుడు, బండ్లరమేష్, చంద్రశేఖర్, మహేష్, నవీన్ పాల్గొన్నారు.

16న లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

పుంగనూరు రూరల్, మార్చి14: ఈనెల 16న పుంగనూరు కోర్టు ఆవరణలో జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయడానికి పోలీసులు, న్యాయవాదులు సహకరించాలని సీనియర్ సివిల్‌జడ్జి వాసుదేవరావు పిలుపునిచ్చారు. గురువారం కోర్టు ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీకి అనుకూలంగా ఉన్న కేసులను అధిక సంఖ్యలో పరిష్కారించడానికి సహకరించాలని కోరారు. సమావేశంలో న్యాయమూర్తి కార్తీక్, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు గల్లా శివశంకర్‌నాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.

షాదీమహల్ ప్రారంభం

పుంగనూరు, మార్చి14: పుంగనూరులో నూతనంగా నిర్మించిన అంజుమన్ కమిటీ షాదీమహల్‌ను గురువారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. అనంతరం హనుమంతరాయదిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి వైసీపీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ రెడ్డెప్ప, మున్సిపల్ చైర్మన్ అలీంబాషా, ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, నాగభూషణం, జింకా వెంకటాచలపతి, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె ఎస్ఐగా కృష్ణయ్య



బైరెడ్డిపల్లె, మార్చి 14 : బైరెడ్డిపల్లె ఎస్ఐగా కృష్ణయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

సూర్య, చంద్ర ప్రభ వాహనాలపై మొగిలీశ్వరుడి విహారం


సూర్య ప్రభ వాహనంపై ఊరేగుతున్న మొగిలీశ్వరుడు

బంగారుపాళ్యం, మార్చి 14: కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలపై మొగిలీశ్వరుడు విహరించారు. ఉదయం మూలవర్లకు ఆలయ ప్రధాన అర్చకులు గంగాధర్ గురుకుల్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వసంతోత్సవం, త్రిశూలస్నానం, కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి స్వామి వారు చంద్రప్రభ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఉత్సవమూర్తులకు శయనోత్సవం కార్యక్రమాన్ని ఏకాంతంగా నిర్వహించారు. ఆలయ బ్రాహ్మణసంఘ పురోహితులు ఉభయదార్లుగా వ్యవహరించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంబీ విజయ్‌కుమార్, ఈవో మునిరాజ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన అభ్యర్థి గెలిస్తేనే రాష్ట్రాభివృద్ధి


కరపత్రాలను అందజేస్తున్న గాలి భానుప్రకాష్

నిండ్ర, మార్చి 14: త్వరలో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి పాటు సంక్షేమ పథకాలు అందుతాయని నగరి టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్ అన్నారు. గురువారం మండలంలోని ఆరూరు పంచాయతీ, ఎస్టీ కాలనీ, చెర్లో ఆరూరు గ్రామాల్లో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఆరూరుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోవిందరాజులు భానుప్రకాష్ సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. టీడీపీ అధికార ప్రతినిధి చినబాబు, మండల పార్టీ కార్యదర్శి విజయ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ మాలతి రఘు, ఉపాధ్యక్షులు ఆనందరాజు, టీడీపీ నాయకులు చిట్టిబాబు, బాబుయాదవ్, మనోజ్‌యాదవ్, లింగయ్య, రవి నాయుడు, ఏజే రవికుమార్, కోటేశ్వరరావు, పెరుమాల్ రెడ్డి, జనసేన నాయకులు మెరుపుల మహేష్, బంగి శివలింగం తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి ... అభివృద్ధి చేస్తాం

గుడిపాల, మార్చి 14: టీడీపీ, జేఎస్పీ, బీజేపీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ నాయుడును ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే గుడిపాల మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని గురజాల ప్రతిమ, రాష్ట్ర తెలుగుమహిళ ఉపాధ్యక్షురాలు వైవీ రాజేశ్వరి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కార్జాల అరుణ అన్నారు. గురువారం మండల టీడీపీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మండలంలోని ఏఎల్‌పురం, వెంగమాంబాపురం, 197 రామాపురం, కమ్మతిమ్మాపల్లి, గొల్లపల్లి, గర్రాక్కమిట్ట, గొల్లమడుగు, మరకాల కుప్పం గ్రామాల్లోని మహిళలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ సుమతి, మాజీ ఎంపీపీ దీపశ్రీ, విక్టోరియా, టీడీపీ నాయకులు చంద్రమోహన్, ధనసింగ్, వాసురెడ్డి, మురారి సుధాకర్, శివ పాల్గొన్నారు.

జనసేనపార్టీ, టీడీపీ, బీజేపీలతో నూతన ఒరవడి


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న గురజాల ప్రతిమ

నగరి, మార్చి 14: జనసేన, టీడీపీ, బీజేపీల కలయికతో రాష్ట్రంలో నూతన ఒరవడి సృష్టించనున్నట్లు జనసేన నగరి నియోజకవర్గ సమన్వయకర్త మెరుపుల మహేష్ పేర్కొన్నారు. నగరి పట్టణపరిధిలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ పతాకాన్ని ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. 2024 ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదని ఆయన తెలిపారు. నగరి మండల జనసేన అధ్యక్షుడు దేవా, నాయకులు ఉపేంద్ర, స్వామినాధన్, జగదీష్, మునిశేఖర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు రమేష్‌బాబు, నాయకులు సురేష్ నాయుడు, జిల్లా టీఎన్‌టీయూసీ అధికారప్రతినిధి జ్యోతి నాయుడు, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమి

● పట్టించుకోని అధికారులు



గుడిపాల, మార్చి 14: మండలంలోని వసంతాపురం గ్రామ శివార్లలో ఓ వ్యక్తి ప్రభుత్వ భూమిని దర్జాగా ఆక్రమిస్తున్నా, సంబంధిత రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 15 గుంటల ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించుకుంటున్నాడనే విషయం సంబంధిత వీఆర్వోకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఎక్స్‌గ్రేషియా చెక్కుల పంపిణీ

చిత్తూరు, మార్చి 14: చిత్తూరు నగరపాలక సంస్థలో ఒప్పంద కార్మికులుగా పనిచేస్తూ మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెక్కులను మేయర్ అముద గురువారం పంపిణీ చేశారు. నగరపాలక సంస్థలో అవుట్‌సోర్సింగ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న మురగన్, శ్రీనివాసులు ఇటీవల మృతి చెందగా, వీరి కుటుంబాలకు పరిహారం అందించేందుకు కమిషనర్ అరుణతో కలిసి ఆమె చర్యలు తీసుకున్నారు. గురువారం తన కార్యాలయంలో మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల మేరకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూహక్కు పత్రాలలో తప్పులు సరిదిద్దాలి

తవణంపల్లె, మార్చి 14: జగనన్న భూహక్కు పత్రాలలో దొర్లిన తప్పులను వెంటనే సరిదిద్దాలని లేకుంటే ఆందోళనలు చేపడతామని రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు. గురువారం ఈ మేరకు తహసీల్దార్ అరుణకుమారికి వినతిపత్రం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ రైతులకు తెలియకుండానే భూములు రీసర్వే చేసి వారిని సమస్యల్లోకి తోసేశారన్నారు. భూసర్వేలో అధికారులు చేసిన తప్పులను సరిచేయమని నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. టీడీపీ నాయకులు వినాయకం, మధు, నాగరాజ, చిట్టెమ్మ, షబ్బీర్ బాషా పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

చిత్తూరు రూరల్, మార్చి 14: లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని డీఐవో రవిరాజు స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులను హెచ్చరించారు. గురువారం నగరంలోని అపోలో రామలక్ష్మీ, పద్మావతి స్కానింగ్ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన వైద్యులతో పాటు గర్భిణీ కూడా శిక్షార్హులని ఆయన పేర్కొన్నారు. స్కానింగ్ వివరాలను ప్రతినెల డీఎంహెచ్‌వో కార్యాలయానికి రిపోర్టు చేయాలని ఆదేశించారు. రికార్డులను పరిశీలించారు.

వ్యర్థాలు పడేసే ప్రాంతంలో మొక్కలు నాటిన స్థానికులు

చిత్తూరు, మార్చి 14: నిన్నటి వరకు అక్కడ వ్యర్థాలను కుప్పలుగా పడేసేవారు. నేడు స్థానికుల చొరవతో ఆ ప్రాంతమంతా పచ్చని మొక్కలతో పరిశుభ్రంగా మారింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయం రోడ్డు వద్ద ఉన్న ప్రాంతాన్ని స్థానికులు పరిశుభ్రంగా మార్చారు. కమిషనర్ అరుణ, ఎంహెచ్‌వో చిన్నయ్య, వార్డు పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

గొడుగుల పంపిణీ

శ్రీరంగరాజపురం, మార్చి 14: ఎండల నుంచి ఉపశమనం పొందటానికే గొడుగులను ఆశ కార్యకర్తలకు పంపిణీ చేస్తున్నామని ఎస్ఆర్‌పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ గిరిధర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎస్ఆర్ పురం పీహెచ్‌సీలో ఆశ కార్యకర్తలకు గొడుగులను అందజేశారు. ఆశ కార్యకర్తలు గ్రామాల్లో తిరగడానికి వెళ్తుంటారని, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ఉపశమనం పొందటానికి గొడుగులు ఉపయోగించుకోవాలన్నారు. ఆయన వెంట సీహెచ్‌వో మునస్వామి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య

చిత్తూరు, మార్చి 14: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ షేక్షావలి వివరాల మేరకు.. అనంతపురం జిల్లా హిందూపురానికి చెందిన సెబరేజ్(37) గిరింపేట చెరువువీధిలో కాపురముంటున్నాడు. ఈయనకు భార్య, ఏడాది కుమార్తె ఉన్నారు. సెబరేజ్ తన బంధువులకు చెందిన ఫర్నీచర్ దుకాణంలో పనిచేస్తున్నాడు. గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా భార్యా భర్తల మధ్య తరచూ గొడవ జరుగుతుండేది. ఈ నేపథ్యంలో కయనికట్టులో వీధిలో ఉన్న తన అత్తారింటికి ఈ నెల 12వ తేదీన వెళ్లాడు. 13వ తేదీన భార్య, పాపను అక్కడే వదిలి చెరువు వీధిలో ఉన్న తన నివాసానికి వచ్చాడు. ఫోన్‌ను స్విచ్ఛాప్ చేసి పనికి వెళ్లకుండా ఉండిపోయాడు. పనికి రాలేదని ఫర్నీచర్ నిర్వాహకుడు అతడి ఇంటి తలుపును కొట్టి చూడగా విగతజీవిగా పడి ఉన్నాడు. విషం తాగి మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇరువర్గాల ఘర్షణ: ఇద్దరికి గాయాలు

బంగారుపాళ్యం, మార్చి 14: మండలంలోని బోడబండ్ల గ్రామానికి చెందిన వాసుతో అదే గ్రామానికి చెందిన మురళి, పట్టాభిలకు గత కొంతకాలంగా భూతగాదాలున్నాయి. గురువారం పొలం వద్ద పాతకక్షల కారణంగా మురళి, పట్టాభిలపై వాసు, మునిరత్నం కత్తితో దాడిచేశారు. ఈ దాడిలో మురళి, పట్టాభిల తలకు తీవ్ర గాయాలవ్వడంతో బంగారుపాళ్యం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యంకోసం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వాసు, మునిరత్నంలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గుడిపాలలో కేంద్ర బలగాల కవాతు

గుడిపాల, మార్చి 14: మండలంలోని గుడిపాల, రాసనపల్లి గ్రామాల్లో గురువారం కవాతును నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎస్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు పలు వీధుల్లో కవాతును నిర్వహించారు. ఎన్నికల్లో అసాంఘిక శక్తులు చొరబడి ఎన్నికల విధులకు ఆటంకం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడానికే ఈ కవాతు అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యాదమరిలో...

యాదమరి, మార్చి 14: మండల కేంద్రమైన యాదమరిలో కేంద్ర సాయుధ బలగాలు గురువారం కవాతు నిర్వహించాయి. ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎస్ఐ రామాంజనేయుల ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు యాదమరి మెయిన్ రోడ్డుతో పాటు పలు వీధుల్లో కవాతు నిర్వహించాయి. పోలీసు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

అంకాల పరమేశ్వరి వార్షికోత్సవం

చిత్తూరు కల్చరల్, మార్చి 14: నగరంలోని 75 దొడ్డిపల్లె పెరియందార్ సమేత అంకాల పరమేశ్వరి అమ్మవారి ఆలయ ఐదవ వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. కార్యక్రమానికి చిత్తూరు టీడీపీ అభ్యర్థి గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కటారి హేమలతలు హాజరై అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ పాలక మండలి ఛైర్మన్ వి. గోపాలక్రిష్ణన్ అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

చిత్తూరు కల్చరల్, మార్చి 14: నగరంలోని కామాక్షి అంబికా సమేత అగస్త్యేశ్వరాలయ పంగుణమాస వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం గ్రామోత్సవంతో ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు శివాచార్యులు ఆధ్వర్యంలో గణపతి పూజ, అంకురార్పణ నిర్వహించారు. ఆలయ పాలక మండలి ఛైర్మన్ శివప్రసాద్, ఈవో తిమ్మారెడ్డిలు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలు ఈనెల 25 వరకు నిర్వహిస్తున్నట్లు ఛైర్మన్ శివప్రసాద్ తెలియజేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం ధ్వజారోహణం నిర్వహించి, చిత్తూరు బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల్లో పంచమూర్తి ఉత్సవం నిర్వహిస్తున్నామని, సాయంత్రం స్వామివారికి హంసవాహన సేవ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

టీడీపీ మహిళా కార్యకర్త అకాల మృతి

వెదురుకుప్పం, మార్చి 14: వెదురుకుప్పం మండలం చెన్నుగారిపల్లెకు చెందిన టీడీపీ మహిళా కార్యకర్త గాలి శారదమ్మ(57) గురువారం అకాల మృతి చెందారని కుటుంబీకులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న టీడీపీ నాయకులు ఆ గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లస్టర్ ఇన్‌చార్జి పి.మోహన్‌మురళీ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రబాబురెడ్డి, నాయకులు ఈశ్వరరెడ్డి, కుమార్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

వైభవంగా కుంభాభిషేకం

పాలసముద్రం, మార్చి 14: మండల కేంద్రమైన పాలసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో నూతనంగా నిర్మించిన సరస్వతీ దేవి విగ్రహానికి గురువారం కుంభాభిషేకం నిర్వహించారు. అర్చకులు కుంభాభిషేకం నిర్వహించి, సరస్వతీ దేవి విగ్రహానికి ప్రత్యేకపూజలు చేశారు. పాఠశాలలో 1994-95 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆర్థిక సహకారంతో సరస్వతీదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. హెచ్‌ఎం మీనాక్షి, ఉపాధ్యాయులు ధనరాజ్, స్వామిరాజు, మల్లేశ్వరి, సువర్ణ, జనార్ధన్, పూర్వవిద్యార్థులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

పాలసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వెంగళరాజు కుప్పం, బలిజకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. పలువురు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు.

జిమ్ భవన నిర్మాణానికి భూమిపూజ

నిండ్ర, మార్చి 14: మండల కేంద్రమైన నిండ్రలో రూ.24 లక్షలతో యువత కోసం జిమ్ భవన నిర్మాణానికి గురువారం మంత్రి రోజా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దీప, కో-ఆప్షన్ మెంబర్ అనిల్, ఎంపీటీసీ విజేష్, సర్పంచ్ బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం

నగరి, మార్చి 14: నగరి మండల పరిధిలోని అడవికొత్తూరులో రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని గురువారం మంత్రి రోజా ప్రారంభించారు. రూ.29లక్షలు తుడా నిధులతో నిర్మించే సిమెంటు రోడ్డుకు ఆమె భూమి పూజ చేశారు. ఎంపీపీ భార్గవి, నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభం

శ్రీరంగరాజపురం, మార్చి 14: ఎస్ఆర్‌పురం మండలం 49. కొత్తపల్లె గ్రామ పంచాయతీలోని గురువారం సీసీరోడ్డు, హెల్త్ క్లీనిక్ సెంటర్, వాటర్‌ట్యాంక్‌లను డిప్యూటీ సీఎం నారాయణస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా 49.కొత్తపల్లిమిట్టలో అంబేడ్కర్ యువజన సేవా సంఘం సభ్యులు గ్రామంలో నూతన అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. డీసీసీబీ డైరెక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, జడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ సరిత, సర్పంచ్ డిల్లెయ్య, మాజీ సర్పంచ్ విజయబాబు, ఎంపీటీసీ సుజాత, కోఆప్షన్ మెంబర్ ఏసురత్నం, నాయకులు కోటిరెడ్డి బాబు, దామోదరం, గురవారెడ్డి, జనార్ధన్ పాల్గొన్నారు.

300 మందితో మురకంబట్టు మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీలో చేరిక


కార్తికేయన్‌కు టీడీపీ కండువా కప్పుతున్న దొరబాబు, గురజాల జగన్ తదితరులు

చిత్తూరు సిటీ, మార్చి 14: చిత్తూరు నగరపరిధిలోని మురకంబట్టు మాజీ సర్పంచ్ కార్తికేయన్ తన 300 మంది అనుచరులతో కలసి గురువారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, మాజీ మేయర్ కఠారి హేమలత, టీడీపీ నేతలు త్యాగరాజన్, నాగరాజ, కోటి, గోపి, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

184వ రోజుకు చేరిన డెయిరీ కార్మికుల దీక్ష


దీక్ష చేస్తున్న డెయిరీ కార్మికులు

చిత్తూరు (సెంట్రల్), మార్చి 14: పెండింగ్ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ డెయిరీ కార్మికులు కలెక్టరేట్ ముందు చేపట్టిన దీక్ష గురువారానికి 184వ రోజుకు చేరింది. తమ ఆకలి కేకలను ప్రభుత్వం పట్టించుకోలేదని కార్మికుడు ఎబినేజరు ఆవేదన వ్యక్తం చేశారు. జీతం బకాయిలు చెల్లించాలని కోరుతూ దీక్ష చేపట్టిన నెల రోజుల్లో సమస్య పరిష్కరిస్తామన్న కలెక్టర్ సైతం మౌనంగా ఉండటం బాధాకరమన్నారు. 184 రోజులుగా దీక్ష చేస్తున్న మాపై ప్రభుత్వానికి ఎలాంటి దయలేదన్నారు. బకాయిలు చెల్లించకుంటే దీక్ష కొనసాగిస్తామని స్పష్టం చేశారు. దీక్షలో రూబన్, వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

దుర్గాంబ ఆలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



చిత్తూరు కల్చరల్, మార్చి 14: గిరింపేట దుర్గాంబ ఆలయ నూతన పాలకవర్గంతో గురువారం ఉదయం ఈవో మునిశేఖర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్‌గా బి. దిలీప్‌రెడ్డి, సభ్యులుగా జి. రవికుమార్, వి. లక్ష్మి, కె. నాగవేణి, బి. లావణ్య, ఎస్. శ్రీకాంత్, గోవర్ధన్, రమేష్, ఎక్స్ అఫిషియో మెంబరుగా ఆలయ అర్చకులు బి. జగదీశ్ ప్రమాణ స్వీకారం చేవారు. వారందరికీ ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక డిప్యూటీ మేయర్ ఆర్. చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుమనప్రియ, సిబ్బంది దాము, గోపి, పంబల్ మణి, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమించి పెళ్లి చేసుకున్నాం... రక్షణ కల్పించండి



మాట్లాడుతున్న ప్రేమజంట

చిత్తూరు సిటీ, మార్చి 14: ప్రేమించి పెళ్లి చేసుకున్నామని, తమకు రక్షణ కల్పించాలని కడప జిల్లా బద్వేల్‌కు చెందిన నాగలక్ష్మి పోలీసులను కోరింది. తాను తిరుపతిలో ఒక ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్నానని చెప్పారు. తిరుపతిలోని బజారువీధికి చెందిన శావనందం తాను గత 18 నెలలుగా ప్రేమించుకుంటున్నామని తెలిపారు. కులాలు వేరుకావడంతో తమ పెద్దలు వివాహానికి అంగీకరించలేదని చెప్పారు. తనకు ఇష్టంలేని వ్యక్తితో వివాహం జరిపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. తాము గురువారం చిత్తూరులోని వినాయకస్వామి ఆలయంలో వివాహం చేసుకున్నామని చెప్పారు. తమపెద్దల నుంచి పోలీసులు రక్షణ కల్పించాలని వారు కోరారు.

పూతలపట్టును అభివృద్ధి చేస్తా... ఆశీర్వదించండి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్

పూతలపట్టు, మార్చి 14: పూతలపట్టు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పూతలపట్టు నియోజకవర్గ టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ మురళీమోహన్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఆయన జెండా ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటానన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు మురళిని సన్మానించి, బాణసంచా వేడుకల మధ్య కేక్ కట్‌చేశారు. నాయకులు యువరాజు నాయుడు, దొరబాబు చౌదరి, గంగారపు గోపి, గిరిధర్ బాబు, హేమాద్రి, వేణుగోపాల్ నాయుడు, దాము, వీరభద్రయ్య, దేవ, నాగరాజు, హిమకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ది తుగ్లక్ పాలన

యాదమరి, మార్చి 14: సీఎం జగన్‌ది తుగ్లక్ పాలన అని పూతలపట్టు టీడీపీ అభ్యర్థి మురళీమోహన్ విమర్శించారు. గురువారం మండలంలోని కాశిరాళ కొత్తూరు, ఓటేరుపల్లె, మంగళపల్లె పంచాయతీల్లో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే వంద రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ నేతలు అమరనాథ నాయుడు, సర్పంచ్ భగవతి రాజేంద్ర నాయుడు, నేతలు రాజమాణిక్యం, మార్కెట్ బాలాజీ నాయుడు, రామానుజం, మోహన్ నాయుడు, నిత్యానందం, కోదండయాదవ్, ధరణీ ప్రకాష్ పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

గుడిపాల, మార్చి 14: విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకుంటారని నరహరిపేట జడ్పీహైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, శ్రీరంగంపల్లి ప్రధానోపాధ్యాయుడు మధు అన్నారు. గురువారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. చీలాపల్లికి చెందిన హబీబ్ బాషా కుమార్తె పదోతరగతిలో మొదటిర్యాంకు రావడంతో రూ.10వేలు చెక్కును పాపిశెట్టిపల్లికి చెందిన కేశవులు పంపిణీ చేశారు. పల్లూరుకు చెందిన ఆరోన్ కుమార్తె ప్రమీల ద్వితీయ ర్యాంకు సాధించడంతో రూ.5వేలు చెక్కును జయనాయుడు, కన్నప్పలు అందించారు.

తండ్రి, కుమార్తెలు కొత్త డ్రామా ఆర్టిస్టులు: థామస్

- రెండు మండలాలకు చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరిక

గంగాధరనెల్లూరు, మార్చి 14: డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఆయన కుమార్తె కృపాలక్ష్మి రాజకీయనేతలు కాదని.. డ్రామాల్లో చేరిన కొత్త ఆర్టిస్టుల్లాగా వ్యవహరిస్తున్నారని నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ థామస్, జనసేన కన్వీనర్ పొన్నా యుగంధర్‌లు ధ్వజమెత్తారు. గురువారం నియోజకవర్గంలోని గంగాధరనెల్లూరు మండలంలోని వింజం, బాలగంగనపల్లె పంచాయతీలకు చెందిన నేతలు బాలచంద్రారెడ్డి, దేవరాజులు, స్వామిదాస్, ప్రతాప్‌రాజు, సోమశేఖర్‌రెడ్డి, సోమచంద్రారెడ్డి, నగికుమార్, సతీష్‌ల ఆధ్వర్యంలో వైసీపీ నేతలు కన్నారెడ్డి, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ యువరాజారెడ్డి, మురళిరెడ్డి, మునిరెడ్డి, విశ్వనాధరెడ్డి, హేమాద్రిరెడ్డిలతో కలిసి 50మంది వైసీపీ కార్యకర్తలు డాక్టర్ థామస్ సమక్షంలో టీడీపీలో చేరారు. అదేవిధంగా శ్రీరంగరాజుపురం మండలం మెదవాడకు చెందిన మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరగా, ఆయన అనుచరులు 20మంది కార్యకర్తలతో కలిసి గురువారం రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ భీమనేని చిట్టిబాబు నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడుల ఆధ్వర్యంలో థామస్ సమక్షంలో టీడీపీలో చేరారు. అంతకు ముందు మండలంలోని వింజం, బాలగంగనపల్లె పంచాయతీల్లో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సిద్దేశ్వరకొండ బస్టాప్ వద్ద స్థానిక టీడీపీనేతలు క్రేన్‌తో డాక్టర్ థామస్‌కు గజమాలవేసి స్వాగతం పలికారు. నేతలు ఎర్రగుంట్ల కృష్ణమ నాయుడు, శ్రీధర్‌యాదవ్, చెంగల్రాయయాదవ్, జ్యోతిరెడ్డి, దేవసుందరం, జ్యోతియాదవ్, నీరజాక్షులురెడ్డి, శాంతకుమార్, జనసేన నేతలు పొన్నా యుగంధర్, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన వైసీపీకి చెందిన విశ్వనాథ నాయుడు తదితరులు

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



విజయపురం, మార్చి 14: మండలంలోని పన్నూరు, శ్రీహరిపురం ఉన్నత పాఠశాలల్లో, పాతార్కాడు ప్రాథమిక పాఠశాలలో గురువారం వార్షికోత్సవాలు నిర్వహించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పాతార్కాడులో వైసీపీ నాయకులు సతీష్‌యాదవ్, ప్రధానోపాధ్యాయులు వాసుదేవస్వామి చేతుల మీదుగా టిపిన్ బాక్సులు, నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జానకిరామరెడ్డి, సోమశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ నేత కోలా కిరణ్


కోలా కిరణ్‌కు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అచ్చెన్నాయుడు

చిత్తూరు సిటీ, మార్చి14: వైసీపీ నేత నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యుడు, కోలా కిరణ్ టీడీపీలో చేరారు. గురువారం మంగళగిరిలోని రాష్ట్ర టీడీపీ కార్యాలయంలో కోలా కిరణ్‌కు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ గెలుపునకు శక్తివంచన లేకుండా కృషిచేయాలని సూచించినట్లు కోలా కిరణ్ తెలిపారు. కార్యక్రమంలో నవీన్, వాసు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతైన మామిడి చెట్లు


గోళ్లవారిపల్లెలో అగ్నికి ఆహుతైన తాటి చెట్లు

ఐరాల, మార్చి 14: మండలంలోని గోళ్లవారిపల్లెలో గురువారం ఆకతాయిలు నిప్పు పెట్టడంతో ముగ్గురు రైతులకు చెందిన మామి చెట్లు దగ్ధమయ్యాయి. బాధితుల కథనం మేరకు గ్రామానికి చెందిన ముద్దలచిన్నబ్బకు చెందిన ఐదు ఎకరాల మామిడితోటలో 60 మామిడిచెట్లు, 50 తాటి చెట్లు, డ్రిప్ పైపులు అగ్నికి ఆహుతయ్యాయి. మహిళారైతు వసంతకు చెందిన ఎకరం మామిడి తోటలో 24 మామిడి చెట్లు దగ్ధమయ్యాయి. నీరుకుండచిన్నబ్బకు చెందిన 30 మామిడిచెట్లు, తోటకు వేసిన ముళ్లకంచె దగ్ధమయ్యాయి. బాధిత రైతులు మాట్లాడుతూ తాము తోటల పైనే ఆధారపడి బతుకుతున్నామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

మామిడి తోటలు దగ్ధం


కాలిపోతున్న మామిడి తోటలు

తవణంపల్లె, మార్చి 14: గుర్తు తెలియని వ్యక్తులు అడవికి నిప్పు పెట్టడంతో అడవితో పాటు సమీపంలో ఉన్న మామిడి తోటలకు మంటలు అంటుకొని కాలి బూడిదైన సంఘటన మండలంలోని పట్నంపైపల్లె అటవీ ప్రాంతంలో గురువారం సాయంత్రం చోటుచేసుకొంది. పట్నంపైపల్లె, కె.పట్నం గ్రామాలకు చెందిన 30 మంది రైతులకు చెందిన సుమారు 50 ఎకరాలకు పైగా మామిడి తోటలు కాలి బూడిదయ్యాయి. 10 సంవత్సరాల కాలంగా పెంచిన మామిడి తోటలు పూత, పిందె దశలో కాలిబూడిదయ్యాయని బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఏపీపీఎస్సీ స్కాంపై విచారణ జరిపించాలి: టీడీపీ

చిత్తూరు సిటీ, మార్చి14: ఏపీపీఎస్సీ స్కాంపై విచారణ జరిపించాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా టీడీపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ పొలిటికల్ సర్వీస్ కమిషన్‌గా మారిందని ఆరోపించారు. బజార్లో కూరగాయలు అమ్మినట్లు గ్రూప్ వన్ ఉద్యోగాలను సీఎం జగన్ రెడ్డి సర్కార్ అమ్ముకుంటోందని ఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి ప్రతిభగల గ్రూప్ వన్ నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ఏపీపీఎస్సీలో రూ.150 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. కార్యక్రమంలో నేతలు మోహన్‌రాజ్, మధు యాదవ్, షబ్బీర్ బాషా, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

విజయపురం, మార్చి 14: మండలంలోని విజయపురం ఎస్టీ కాలనీ, పాతార్కాడులో గురువారం బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, చిత్తూరు పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి కపిల్, సర్పంచ్ బొబ్బిలి, నాయకులు అశోక్, జాన్, సత్య, నర్సింహులు, భాగ్యరాజ్, శ్యాముపేలు తదితరులు పాల్గొన్నారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి:డీఈవో


ఉపాధ్యాయులతో సమావేశమైన డీఈవో

బంగారుపాళ్యం, మార్చి 14: పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో దేవరాజులు అన్నారు. గురువారం బంగారుపాళ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి పరీక్షా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఎంఈవో నాగేశ్వరరావు, హెచ్‌ఎం రాజేంద్రన్, రాధాక్రిష్ణ, గంటామోహన్ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థుల వీడ్కోలు సభ

యాదమరి, మార్చి 14: మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థుల వీడ్కోలు, పాఠశాల వార్షికోత్సవ సభ గురువారం ఘనంగా జరిగింది. హెచ్‌ఎం గిరిరాజా మాట్లాడుతూ గత ఏడాది టెన్త్ పరీక్షల్లో మండలంలోనే మొదటిస్థానంలో నిలిచిందని, సోమవారం నుంచి జరిగే పరీక్షల్లో కూడా అదేస్థానాన్ని నిలబెట్టుకోవాలన్నారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఎంఈవో-2 ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే కె, గొల్లపల్లె హైస్కూల్‌లో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవంలో ఎంఈవోలు రుక్మిణమ్మ, ప్రసాద్, బంగారుపాళ్యం ఎంఈవో రమేష్‌బాబులు పాల్గొని పాఠశాల ప్రగతిని ప్రశంసించారు. మంగళపల్లె హెచ్‌ఎం రాజ్యలక్ష్మీ, రిటైర్డు హెచ్‌ఎం మోహన్ రామలింగం, హిందీ టీచర్ భారతి, అమరనాథరెడ్డి, లోకరక్షక, సర్పంచ్ రాధా మురళి తదితరులు పాల్గొన్నారు.

అన్నక్యాంటీన్‌లో అన్నదానం

పూతలపట్టు, మార్చి 14: మండలంలోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద ఉన్న అన్నక్యాంటీన్‌లో గురువారం అయ్యప్పగారిపల్లె గ్రామానికి చెందిన లంకిపల్లి శ్రీనివాసులు నాయుడు, లంకిపల్లి క్రిష్ణమ్మ దంపతులు భోజనం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీమోహన్, రాష్ట్ర నాయకులు యువరాజులు నాయుడు, మండల కన్వీనర్ దొరబాబు చౌదరి, పార్లమెంటు అధికార ప్రతినిధి గంగారపు గోపి, నాయకులు గిరిధర్ బాబు, ఊట్ల నాగరాజులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఆయనో వ్యాపారి. సంస్థ కార్యకలాపాలు, ఉద్యోగులు, అధికారులూ, ప్రజాప్రతినిధులతో సంభాషణలు.. ఎన్ని పనుల్లో మునిగి తేలుతున్నా సేవా కార్యక్రమాల్లో సమాంతరంగా ప్రయాణిస్తుంటారు. ఆపన్నులకు ఆయనో భరోసా. నమ్మకమైన స్నేహితుడు. కర్ణాటకలో సెలబ్రిటీగా సందడిగా ఉండే ఆయన పుట్టిన గడ్డను ఎన్నడూ మరువలేదు. జన్మభూమి రుణం తీర్చుకోవడానికి సిద్ధం అంటూ చిత్తూరుకు పునరంకితం అయ్యారు. రాజకీయ ఆరంగేట్రం చేశారు. తెలుగుదేశం అభ్యర్థిగా చిత్తూరు అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్నారు. భిన్న పాయలుగా కొనసాగే చిత్తూరులో తొలి ప్రయత్నంలోనే అందరి మనసు చూరగొన్నారు. ఆయనే గురజాల జగన్మోహన్. చిత్తూరు నియోజకవర్గ సమస్యలమీద స్పష్టమైన అవగాహన ఉన్న గురజాలకు, ఈ ప్రాంత అభివృద్ధికి చేయాల్సినదేమిటో కూడా అంతే స్పష్టంగా తెలుసు. అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకునే ప్రజల ముందుకు వెళ్తున్నారు. చిత్తూరు టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ ఆలోచనలూ, అభిప్రాయాలూ ఇవీ..

చిత్తూరు దశ మార్చి చూపిస్తా

నేను పక్కా లోకల్

నేను పుట్టింది చిత్తూరులోని భువనేశ్వరి నర్సింగ్ హోంలో. చదివింది కింగ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో. నివాసం ఉండేది రామ్‌నగర్ కాలనీలో. సొంతూరు గుడిపాల మండలంలోని కోలావూరు. చిత్తూరు దర్గా చౌక్ కేంద్రంగా పలుచోట్ల నాన్నతో కలిసి పౌల్ట్రీ వ్యాపారం చేశాను. తండ్రి అనారోగ్యం కారణంగా చదువు మధ్యలో ఆపేసి పెద్ద కుమారుడిగా ఇంటి బాధ్యత తీసుకున్నాను. బెంగళూరుకు వెళ్లి వ్యాపారం చేశాను.

నాకెందుకు ఓటెయ్యాలంటే..

రాష్ట్రంలో రాబోయేది టీడీపీ కూటమి ప్రభుత్వమే. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్లబోతోంది. అభివృద్ధి పరంగా జిల్లా కేంద్రం చాలా వెనుకబడి ఉంది. చిత్తూరుకు ప్రతిష్ఠాత్మక విద్య, వైద్య సంస్థలతో పాటు పారిశ్రామిక అభివృద్ధి జరగాలన్నా టీడీపీ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుంది. దీంతో పాటు చిత్తూరు ప్రజలు ప్రశాంత వాతావరణాన్ని, మంచి వ్యక్తిత్వం, సేవాగుణం కలిగిన అభ్యర్థిని కోరుకుంటారు. నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేసుకునేందుకే రూ.కోట్లతో నగరంలో భవనాలు కొనుగోలు చేశాను. నాకు ఎలాంటి అవినీతి మరకలు లేవు. అక్రమ సంపాదన జోలికి వెళ్లాల్సిన అవసరం లేదు. ఉన్నది ఒక్కగానొక్క కుమారుడు. నన్ను గెలిపిస్తే ఇప్పుడు చేస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తాను. చిత్తూరు దశ మారుస్తాను. పార్టీలో సీనియర్లను గౌరవించి, కార్యకర్తలకు అందుబాటులో ఉంటాను. అందర్నీ కలుపుకొని వెళ్తాను.







ఆ ముగ్గురి స్ఫూర్తిగా..

ఎన్టీఆర్ ఆదర్శ రాజకీయం, చంద్రబాబు స్ఫూర్తి, నారా లోకేశ్ తపన చూసి రాజకీయాల్లోకి వచ్చాను. పుట్టి పెరిగిన ప్రాంతం దశాబ్దాలుగా వెనుకబడే ఉంది. మూడు రాష్ట్రాలకు సరిహద్దున ఉన్న ఈ ప్రాంతం అభివృద్ధి అయ్యేందుకు అపార అవకాశాలున్నాయి. అయినా యువత ఉపాధి కోసం వలస పోతున్నారు. పొరుగు రాష్ట్రాల్లో స్థిరపడుతున్నారు. చిత్తూరును అభివృద్ధి చేయాలని, ఇక్కడివారు ఇక్కడే తల్లిదండ్రులతో స్థిరపడేలా చేయాలన్నదే నా ఆకాంక్ష. దీనికి అనుగుణంగా నేను ఎమ్మెల్యేగా గెలిచాక చిత్తూరును పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశా.

నాన్న చూపిన తోవ

చిన్నప్పటి నుంచి మా నాన్న.. నా పుట్టినరోజున అన్నదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేసేవారు. దీన్నిచూసి సేవ చేయాలనే బీజం నాకు పడింది. నేను కూడా నా కుమారుడి పుట్టినరోజు నవంబరు 17న రకరకాల సేవా కార్యక్రమాలు చేసేవాడ్ని. 2011లో గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్ ఏర్పాటుచేసి ఏటా 150 మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నా. 2017 నుంచి జీజేఎం ట్రస్టును ఏర్పాటుచేసి సేవా కార్యక్రమాలు చేస్తున్నా.

- మిగతా 2వ పేజీలో -



→ తల్లిదండ్రులతో గురజాల

ఒక తండ్రి కల : నేను కాలేకపోయా.. నా కొడుకు అయినా ఎమ్మెల్యే కావాలి!

నేనే ఎమ్మెల్యే అవ్వాలనుకున్నాను. అప్పట్లో ఆర్థిక పరిస్థితి, ఇతర కారణాలతో కాలేకపోయా. చిన్నప్పటి నుంచీ నాకు రాజకీయం అంటే ఇష్టం. అప్పట్లోనే ఎన్‌పీ చెంగల్రాయనాయుడు, రాజగోపాల్‌నాయుడు, వెంకటేశ్వరచౌదరితో మంచి పరిచయం ఉండేది. అందరితో పరిచయం ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో పాటు అవకాశం కూడా రాలేదు. ఇప్పుడు నా కుమారుడు గురజాల జగన్మోహన్ నాయుడు చిత్తూరులో పోటీ చేస్తున్నాడు. కర్ణాటకలో కాంగ్రెస్ తరపున పోటీ చేస్తానంటే వద్దని పుట్టిన గడ్డలో పోటీ చేసి ప్రజలకు సేవ చేయాలని సూచించాను. అందుకే జీజేఎం ట్రస్టును ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను చేపట్టాం. టీడీపీ అధిష్ఠానం కూడా మా సేవలను గుర్తించి టికెట్‌ను కేటాయించింది. కచ్చితంగా గెలిచి పుట్టిన గడ్డకు సేవ చేసుకుంటాం.

- గురజాల చెన్నకేశవులు నాయుడు, జగన్మోహన్ తండ్రి

చిత్తూరు అభివృద్ధికి ఇదీ నా ప్రణాళిక..

- ఎమ్మెల్యే అయ్యాక మరిన్ని కార్యక్రమాలు చేపడతా
- టీడీపీ అభ్యర్థి గురజాల జగన్మోహన్



యువతకు ఉపాధి

గత టీడీపీ హయాంలో చంద్రబాబు మీద నమ్మకంతో ఐదేళ్ల పాటు వేల సంఖ్యలో పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయి. లక్షల మందికి ఉపాధి దక్కింది. మన ఉమ్మడి జిల్లాలోని తిరుపతి ప్రాంతంలో అనేక పరిశ్రమలు వచ్చిన విషయం తెలిసిందే. ఈసారి కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు, ఉపాధి కల్పనకు ప్రాధాన్యతనిస్తుంది. అధినేత చంద్రబాబుతో మాట్లాడి, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా అనుమతులిచ్చి చిత్తూరుకు దిగ్గజ పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది. ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాను.

బీసీ, మైనారిటీల కోసం

గత టీడీపీ హయాంలోనే చిత్తూరులో కాపు భవనానికి రెండు ఎకరాల స్థలం కేటాయించారు. ఉర్దూ షాదీఖానా కూడా టీడీపీ హయాంలో మంజూరైందే. వన్నియకుల క్షత్రియుల, మొదలియార్ల కోసం కమ్యూనిటీ భవనాలతో పాటు పేదలు పెళ్లిళ్లు చేసుకునేలా మండపాలను నిర్మిస్తాను. గిరింపేటలో ఉన్న ఈద్గా స్థలం సరిపోవడం లేదు. ముస్లిం మైనార్టీల కోసం పది ఎకరాల స్థలంలో ప్రత్యేక వసతులతో ఈద్గాను ఏర్పాటు చేస్తాను. క్రిస్టియన్ల కోసం సమావేశ మందిరాలను నిర్మించేందుకు కృషి చేస్తా.

గ్రానైట్‌కు పూర్వ వైభవం

జిల్లాలో గ్రానైట్ పరిశ్రమలు అధికంగా ఉన్నాయి. టీడీపీ హయాంలో ఓ వెలుగు వెలిగిన ఈ పరిశ్రమలు వైసీపీ ప్రభుత్వంలో కుదేలైపోయాయి. అప్పట్లో 600 ఫ్యాక్టరీలు ఉండగా, ఇప్పుడు వంద ఫ్యాక్టరీలే ఉన్నాయి. వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. టీడీపీ అధికారంలోకి వస్తే గ్రానైట్ పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకొస్తా.

స్కిల్‌వర్సిటీ

రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్, విద్యా రంగాల్లో కొన్నాళ్లుగా సేవలు అందిస్తూ మా సంస్థల్ని విజయపథంలో నడిపిస్తున్నాను. అదే స్ఫూర్తితో మహిళలకు, యువతకు, రైతులకు ఉపయోగపడేలా పలు సంస్థలను చిత్తూరుకు తెచ్చేలా శ్రమిస్తాను. దేశవిదేశాల్లోని పారిశ్రామిక ప్రతినిధులతో ఇది వరకే చర్చించి తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాను. చిత్తూరులో చెప్పుకోదగ్గ విద్య, వైద్య సంస్థలు లేవు. దీంతో పొరుగు జిల్లాలు, రాష్ట్రాలకు వెళ్లాల్సి వస్తోంది. విద్యార్థులకు ఉపయోగపడేలా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీతో పాటు ప్రతిష్ఠాత్మక వైద్య సంస్థను నెలకొల్పేలా కృషి చేస్తాను. నగరంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా.

సేవే..తోవ చూపింది

చిత్తూరు ప్రజల ఆశీస్సులు, ట్రస్టు ద్వారా నేను చేసిన సేవా కార్యక్రమాలు, పార్టీ పట్ల నాకున్న నిజాయితీ.. నాకు తక్కువ సమయంలో గుర్తింపు వచ్చేలా చేశాయి. చిత్తూరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్నానని అధినేత చంద్రబాబు గుర్తించారు. చిత్తూరు ప్రజలు కూడా కొత్త వ్యక్తిని కోరుకుంటున్నారు. టీడీపీ అధిష్ఠానం చేసిన పలురకాల సర్వేల్లోనూ నా పేరు ప్రధానంగా ఉండటంతో పార్టీ నాకు టికెట్ ఇచ్చింది.

ప్రజాసేవకోసం కొంత పక్కన పెడుతున్నా

నా సంపాదనలో ప్రజాసేవకు కొంత భాగం పక్కన పెడతాను. రాజకీయాల్లోకి రాకముందు నుంచే ఆలయాల, చర్చిల, మసీదుల పునరుద్ధరణకు విరాళాలు అందించాను. ఆపదలో ఉన్నామని ఇంటికి వచ్చేవారిని వెనక్కి పంపకుండా తోచినంత సాయం చేస్తాను. పుట్టిన గడ్డకు ఏదో చేయాలనే తపన నాలో ఉంది. అందుకే ఇలా విరివిగా విరాళాలిస్తున్నాను. నేను చేసే విరాళాలన్నీ నిజాయితీతో కష్టపడి సంపాదించిన వైట్ మనీతోనే. ప్రతి ఏడాదీ ట్యాక్స్ కడుతున్నాను.



అందరి అండ.. నా అదృష్టం

నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసి తన మార్కును చూపించిన సీకే బాబు.. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ ఛైర్మన్‌గా పనిచేసి మృదు స్వభావిగా పేరు తెచ్చుకున్న ఏఎస్ మనోహర్.. వైసీపీలో మోసపోయిన ప్రస్తుత ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.. దేశ రాజకీయాల్లో సీమకు పేరుతెచ్చిన మాజీ ఎంపీ ఎన్‌పీ చెంగల్రాయ నాయుడి కుమారుడు మాజీ ఎమ్మెల్యే ఎన్‌పీ వెంకటేశ్వర చౌదరి.. చిత్తూరు నగరాన్ని ఎమ్మెల్యేగా సొంత ఖర్చుతో సుందరంగా తీర్చిదిద్దిన దివంగత డీఏ సత్యప్రభ కుటుంబం.. ఇలా దశాబ్దాలుగా చిత్తూరుకు ప్రజా సేవ చేసిన కుటుంబాలన్నీ నాకు మద్దతిస్తున్నాయి. నా వ్యక్తిత్వం, సేవా గుణం, మంచితనమే దీనికి కారణం.

ఒక కొత్త బస్సూ తేలేని ఆయన..

ఆర్టీసీ రాష్ట్ర వైస్ ఛైర్మన్‌గా పనిచేసిన స్థానిక నాయకుడు చిత్తూరుకు ఒక్క కొత్త బస్సునూ తీసుకురాలేదు. ఒక్క కొత్త రూట్‌కు బస్సు సౌకర్యం కల్పించలేదు. ఇక గెలిస్తే ఏం అభివృద్ధి చేస్తారు. ఇప్పుడేమో అబద్ధపు హామీలను ఇస్తూ ప్రజల్ని మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎవరి క్యారెక్టర్ ఏంటని ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో మంచి అభ్యర్థిని ఎన్నుకుంటారు.

వైసీపీ మడమ తిప్పేసింది

వైసీపీ ప్రభుత్వం చెప్పింది ఏదీ చేయలేదు. రాజధాని, రోడ్లు, మద్య పాన నిషేధం వంటి హామీలను నిలబెట్టుకోలేదు. రాష్ట్రంతో పాటు చిత్తూరులోనూ జరిగిన అభివృద్ధి శూన్యం. ప్రతి రోడ్డూ టీడీపీ హయాంలో వేసిందే. ఈ ప్రభుత్వంపై ప్రజలు బాగా విసిగిపోయి ఉన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. ఎప్పుడు వైసీపీని ఇంటికి సాగనంపుదామా అని సిద్ధంగా ఉన్నారు.

రూ.40 లక్షలతో బర్నింగ్ మిషన్

చిత్తూరు నగరంలోని కైలాసధామంలో మృతదేహాలను దహనం చేయడానికి అత్యాధునిక విద్యుత్ బర్నింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేయడానికి జీజేఎం ట్రస్టు ఆధ్వర్యంలో గురజాల జగన్మోహన్ రూ.40 లక్షల్ని విరాళంగా అందించారు. చిత్తూరు లయన్స్ క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నగరంలోని ప్రముఖుల సమక్షంలో జిల్లా టీడీపీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ నాయకులు దొరబాబు, పులివర్తి నానిలతో పాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు నరేష్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డిలతో పాటు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.





వైసీపీ ఓటమే మా లక్ష్యం

వైసీపీని ఓడించడమే ఇప్పుడు మా ముందున్న ప్రధాన లక్ష్యం. దుష్ట పరిపాలనను అంతమొందించి, చిత్తూరులో దుర్మార్గపు రాజకీయానికి చెక్ పెట్టాలి. నేను ఎమ్మెల్యేగా ఐదేళ్ల పాటు చిత్తూరు ప్రశాంతంగా ఉంది. గురజాల జగన్మోహన్ హయాంలోనూ మరో ఐదేళ్ల ప్రశాంతంగా ఉంటుంది. వైసీపీ ప్రభుత్వం సహకరించకపోవడంతో నేను అనుకున్న విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయా. రాబోయేది టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వం కాబట్టి, కేంద్రం సహకారంతో చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. గురజాల గెలుపు కోసం జన సైనికులం శాయశక్తుల కృషి చేస్తాం. మూడు పార్టీల నాయకులం ప్రజల మద్దతు కోరి గురజాలను గెలిపించుకుంటాం. వైసీపీ అభ్యర్థి విజయానందరెడ్డి ఇచ్చే అబద్ధపు హామీలను ప్రజలు నమ్మి మోసపోవద్దు.

- ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు ఎమ్మెల్యే

అన్ని వార్డుల్లోనూ మెజార్టీ తెప్పిస్తా

ఇప్పటికే పార్టీకి దూరంగా ఉన్న సీనియర్ నాయకులతో మాట్లాడి సమన్వయం చేశాను. మళ్లీ వారంతా పార్టీలోకి వచ్చేందుకు కృషి చేశారు. అన్ని వార్డుల్లోనూ యువతను సమన్వయం చేసుకుని బూత్ స్థాయి బలోపేతానికి కృషి చేస్తున్నా. ఇప్పటికే బలిజ సామాజికవర్గం సంఘ నాయకుల మద్దతు తీసుకున్నాం. నగరంలోని అన్ని వార్డుల్లోనూ టీడీపీ అభ్యర్థి గురజాల జగన్‌కు మెజార్టీ వచ్చేలా కృషి చేస్తా.

- వసంత్‌కుమార్, మాజీ కార్పొరేటర్



నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా..

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా జనవరి 23వ తేది చిత్తూరు నగరంలో గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. నిరాశ్రయులకు దుస్తులు అందించారు. వారికి ఇతర మౌలిక వసతులను కల్పించారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు.



రోగులకు, బాలింతలకు పండ్లు పంపిణీ



నిరుపేదలకు దుస్తుల పంపిణీ



ప్రభుత్వాస్పత్రి వద్ద అన్నదానం



ఎలక్ట్రిక్ స్కూటర్ అందజేస్తున్న గురజాల



తన కార్యాలయంలో కేక్ కత్తిరిస్తూ..



రక్తదాన శిబిరం ఏర్పాటు

వృద్ధాశ్రమంలో పండ్లు అందజేస్తున్న జగన్మోహన్





మొక్కల పంపిణీ

సేవాగుణ సంపన్నుడు



గురజాల జగన్మోహన్ యువకుడు. సేవా దృక్పథం కలిగిన వ్యక్తి. వ్యాపారరీత్యా బెంగళూరులో స్థిరపడటంతో నగరాల్లో అభివృద్ధిని ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి. కాబట్టి చిత్తూరు నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి చేస్తారు.. నేను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేశాను. ఎమ్మెల్యేగా చిత్తూరుకు ఎన్నో అభివృద్ధి పనులు చేశాను. ఇంకా నేను చేయాలనుకున్న పనులు గురజాల ద్వారా చేయిస్తాను. క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి టీడీపీ మ్యానిఫెస్టోను వివరిస్తాం. ఈ ఎన్నికల్లో గురజాలను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం.

- ఏఎస్ మనోహర్, మాజీ ఎమ్మెల్యే

పదవిలేకనే పదిమందికీ సాయం చేశారు



ఏ పదవి లేకపోయినా గురజాల జగన్మోహన్ చిత్తూరు నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్నారు. అదే, ఎమ్మెల్యే అయితే మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలో చిత్తూరులో ఒక్క అభివృద్ధి పనీ జరగలేదు. ముఖ్యంగా న్యూట్రిన్ ఫ్యాక్టరీ, షుగర్ ఫ్యాక్టరీ తదితర కంపెనీలు మూతపడటంతో నిరుద్యోగ యువత పెరిగిపోయింది. గురజాల ఎమ్మెల్యే అయితే కొత్త కంపెనీలను తీసుకొస్తాడనే నమ్మకం ఉంది. తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. చిత్తూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగలడనే నమ్మకం పార్టీ శ్రేణుల్లో ఉంది. అందుకే ఆయన్ను గెలిపించుకునేందుకు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ శ్రేణులందరూ కలసికట్టుగా పని చేస్తున్నాం.

- దొరబాబు, మాజీ ఎమ్మెల్సీ

టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం



చిత్తూరు నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణుల్లో గురజాల జగన్మోహన్ నూతనోత్సాహాన్ని నింపారు. ఈయన సేవా గుణాన్ని, అంకిత భావంతో పనిచేస్తున్న తీరును చూసి పార్టీ అధిష్ఠానం ఎమ్మెల్యే టికెట్ కేటాయించింది. అన్ని వర్గాలను కలుపుకొని వెళుతున్నారు. కష్టపడే మనస్తత్వం ఉన్న వ్యక్తి. ఏదీ ఆశించకుండా ప్రజాసేవకోసం రాజకీయాల్లోకి వచ్చారు. ఇలాంటి యువకులకు అవకాశం ఇస్తే కొత్త రకం ఆలోచనలతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతారు.

- త్యాగరాజన్, టీడీపీ రాష్ట్ర మొదలియార్ సంఘం అధ్యక్షులు

చిత్తూరు అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం



బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్మోహన్‌కు చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధిపై అవగాహన ఉంది. ఇందు కోసం ప్రత్యేక ప్రణాళిక కూడా సిద్ధం చేసుకున్నారు. ఆయన ఎమ్మెల్యే అయిన వెంటనే నగర అభివృద్ధిపైన ప్రత్యేక దృష్టి సారిస్తారు. గురజాల జగన్మోహన్ గెలుపు కోసం జనసైనికులు క్షేత్ర స్థాయిలో పని చేస్తాం.

- దయారాం, జనసేన పార్టీ నేత



వినయం, విజ్ఞత, సేవాభావం, విద్యాదానం, మానవత్వం మూర్తీభవించిన సామాజిక సేవా దృక్పథంతో గురజాల జగన్మోహన్ నాయుడు దూసుకెళుతున్నారు. చిత్తూరులో జగన్మోహన్ చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆలయాల నిర్మాణాలకు, పునరుద్ధరణకు, ఆర్థికంగా నష్టపోయిన టీడీపీ కార్యకర్తలకు భరోసాను ఇస్తూ ముందుకెళుతున్నారు. సామాన్య కుటుంబంలో జన్మించిన జగన్మోహన్ నాయుడు నిరంతర శ్రమ, కృషి, పట్టుదలతో దినదినాభివృద్ధి చెందుతూ దేశవ్యాప్తంగా పలు విద్యా సంస్థలను, వ్యాపార సంస్థలను నెలకొల్పారు. స్వశక్తితో ఎదిగి విద్యా సంస్థను నెలకొల్పి విద్యాదాతగా ఉజ్వల భవిష్యత్తును అందించారు. ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ అట్టడుగు వర్గాల అభివృద్ధికి కృషి చేస్తూ యువత మదిలో సుస్థిర స్థానం సంపాదించారు.



జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ

నేనున్నానని...

సామాజిక సేవలో గురజాల జగన్మోహన్ చారిటబుల్ ఫౌండేషన్

- చిత్తూరు రూరల్, గుడిపాల మండలాల్లోని విద్యార్థులకు సాయం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రంలోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు అవసరమైన ఆర్టీసీ బస్‌పాసులు తీసిచ్చి ఉచితంగా అందజేస్తున్నారు. ఇప్పటివరకూ రూ.5 లక్షలతో 10 వేల బస్సు పాసులను ఆయన తండ్రి గురజాల చెన్నకేశవనాయుడు ద్వారా పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతోంది.
- చిత్తూరు నియోజకవర్గవ్యాప్తంగా రూ.80 లక్షల విలువ చేసే 20 వేల గొడుగులు, 20 వేల గోడ గడియారాలు ప్రజలకు పంపిణీ చేశారు.
- రూ.75 లక్షలతో 25 వేల వివిధ దేవుళ్ల చిత్రపటాలను ప్రజలకు అందజేశారు.
- పండుగల సందర్భంగా నియోజకవర్గంలోని మహిళలకు రూ.80 లక్షల విలువ చేసే 35 వేల చీరలను పంపిణీ చేశారు.








- నియోజకవర్గ వ్యాప్తంగా రూ.80 లక్షల విలువ చేసే తోపుడు బండ్లను 400 మంది వీధి వ్యాపారులకు విడతల వారీగా పంపిణీ చేశారు.
- నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు, పార్టీ అభిమానుల కుటుంబాలకు విద్య, వైద్యం కోసం ఆర్థిక సాయం చేశారు.
- దీపావళి పండుగకు నియోజకవర్గవ్యాప్తంగా ప్రజలకు, అసంఘటిత కార్మికులకు రూ.50 లక్షల విలువ చేసే టపాకాయలు, స్వీట్లు, కానుకలు పంపిణీ చేశారు.
- పాఠశాల విద్యార్థుల దాహార్తి తీర్చడానికి చిత్తూరు నియోజకవర్గ వ్యాప్తంగా 10 వేల స్టీలు బాటిళ్లను వివిధ పాఠశాలలకు అందించారు.







- వినాయక చవితి పండుగ వేళ నియోజకవర్గ వ్యాప్తంగా రూ.30 లక్షలతో 15 వేల మట్టి గణపయ్య విగ్రహాలతో పాటు, పండుగ నిర్వహణకు రూ.20 లక్షలు విరాళంగా ఇచ్చారు.
- దివంగత నేతలైన మాజీ ఎంపీ డీకే ఆదికేశవులు, మాజీ ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ జయంతి సందర్భంగా చిత్తూరు నగరంలో పెద్దఎత్తున అన్నదానం తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



పండుగ కానుకల పంపిణీ

టీడీపీ ప్రభుత్వ హయాంలో సంక్రాంతి.. క్రిస్మస్ కానుకలు, రంజాన్ తోఫా అందించి పేదల ఇళ్లల్లో పండుగ చేసుకునేలా చర్యలు చేపట్టారు. వైసీపీ ప్రభుత్వం ఆ కార్యక్రమాలను రద్దు చేసింది. కానీ, చిత్తూరులో గురజాల జగన్మోహన్ ఆ కార్యక్రమాలను చేపట్టారు. క్రిస్మస్ సందర్భంగా నియోజకవర్గంలోని చర్చి పాస్టర్లకు కొత్త దుస్తులు, క్రైస్తవ కుటుంబాలకు రూ.60 లక్షల విలువ చేసే క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. అలాగే సంక్రాంతి సందర్భంగా సుమారు 50 వేల మందికి సరుకుల్ని అందించారు. నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల్లో పనిచేసే బ్రాహ్మణ పూజారులకు టీటీడీ కల్యాణ మండపంలో పట్టు వస్త్రాలను పంపిణీ చేశారు. తాజాగా రంజాన్ మాసం ప్రారంభ సందర్భంగా రెండు రోజుల నుంచి నియోజకవర్గంలోని ముస్లిం కుటుంబాలకు అవసరమైన సరుకుల్ని పంపిణీ చేస్తున్నారు. దీంతో నియోజకవర్గంలోని పేదలు ఆయన సేవల్ని కొనియాడుతున్నారు.







హెల్మెట్లు అందజేసి..

చిత్తూరు నగరం, రూరల్, గుడిపాల మండలాల్లోని యువత తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదాలను నివారించడానికి స్కూటరిస్టులకు ఉచితంగా హెల్మెట్లు, గ్లౌజులను పంపిణీ చేశారు. తద్వారా అన్ని వర్గాల ప్రజల అభినందనలు పొందారు.



యువగళం ముగింపు సభకు ప్రత్యేక రైలు

టీడీపీ నేత నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభకు గురజాల జగన్మోహన్ చిత్తూరు నుంచి విజయనగరానికి ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. రూ.30 లక్షలు రైలు కోసం ఖర్చు చేయగా, రైల్లో ప్రయాణించిన జిల్లా నాయకులు, కార్యకర్తల కోసం మరో రూ.5 లక్షలు ఖర్చు చేసి భోజన వసతుల్ని కల్పించారు. అలాగే జీడీ నెల్లూరులో జరిగిన చంద్రబాబు రా కదలిరా బహిరంగ సభకూ చిత్తూరు నుంచి ప్రత్యేకంగా వందల వాహనాలను ఏర్పాటు చేశారు. రా కదలిరా కార్యక్రమానికి వెళుతున్న శ్రేణులకు ఠాణా సర్కిల్ వద్ద సుమారు 1500 మందికి ఆహారం అందించారు.



కార్యకర్తలకు అండగా..

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టు అయినప్పుడు పార్టీ శ్రేణులు చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో నాయకులకు, కార్యకర్తలకు అన్ని మౌలిక వసతులు కల్పించారు. దీంతో పాటు చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని 52 రోజుల పాటు నగరంలోని ఆలయాల్లో యాగాలు చేశారు. రా కదలి.. రా కార్యక్రమంలో టీడీపీ నేతలతో కలిసి నియోజకవర్గమంతా కలియదిరుగుతూ పార్టీ మ్యానిఫెస్టోలోని వాగ్దానాలను ప్రజలకు తెలియజేస్తూ అధికారంలోకి రాగానే అమలు చేయడానికి కృషి చేయడమే కాకుండా మాటను నిలబెట్టుకుంటానని గెలుపు దిశగా తన ప్రయత్నాలు తీవ్రతరం చేస్తున్నారు.

ప్రస్తుతం చిత్తూరు నియోజకవర్గంలో ఎవరికైనా ఏదైనా సాయం కావాలనిపిస్తే గుర్తొచ్చే మొదటి పేరు గురజాల జగన్మోహన్. సాయం కోసం వాళ్లు తొక్కే గడప గురజాల ఇంటిదే. ఆయన్ను నమ్ముకుని ఇంటికి ఎవరొచ్చినా లేదనకుండా తన శక్తికొద్దీ సాయం చేస్తున్నారు గురజాల. సంపాదించడంలో కాదు.. సాయం చేయడంలోనే ఆనందం ఉందంటున్నారాయన. చిత్తూరులో పుట్టి బెంగళూరులో స్థిరపడినా, సొంతూరికి ఏదైనా చేయాలనే తపన ఆయన్ని మళ్లీ చిత్తూరు వైపు రప్పించింది. బీవీరెడ్డి కాలనీలో రెండు ఇళ్లు కొన్నారు. చిత్తూరులోనే ఉంటూ జీజేఎం ట్రస్టు కార్యాలయాన్ని స్థానిక లక్ష్మీనగర్ కాలనీలో ప్రారంభించారు. అందరికీ తానున్నానంటూ అభయమిస్తూ, ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా అపన్న హస్తం అందిస్తున్నారు. సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువయ్యారు.అనతి కాలంలో అందరివాడిగా ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు.



గురువులకు సన్మానం



గురు పూజోత్సవం సందర్భంగా సెప్టెంబరు 5న నియోజకవర్గంలోని సుమారు వెయ్యిమంది ప్రభుత్వ ఉపాధ్యాయులను సన్మానించారు. వారికి శాలువా, సర్వేపల్లి రాధాకృష్ణ షీల్డును అందించి గౌరవించారు.

క్రీడలకు చేయూత

చిత్తూరు నగరంతో పాటు నియోజకవర్గంలోని యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడానికి జీజేఎం ట్రస్టు తరపున తన వంతు సహకారాన్ని అందించారు. అందులో భాగంగా వాలీబాల్, క్రికెట్, కబడ్డీలతో పాటు క్రీడా సామగ్రి, పరికరాలను ఉచితంగా పంపిణీ చేశారు. పోటీలలో విజేతలైన క్రీడాకారులకు నగదు బహుమతులు, పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలను అందించడం ద్వారా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు.

వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న జగన్మోహన్



మహిళాభివృద్ధికి కృషి



మహిళా దినోత్సవం రోజున మహిళలను సత్కరిస్తూ..

మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో వేలాది మంది మహిళలను ఆహ్వానించి చీర, జాకెట్లను పంపిణీ చేశారు. ఆతిథ్యం అందించారు. విజయదశమి సందర్భంగా మహిళలకు తీర్థప్రసాదాలు, చీరలు అందించారు. సంక్రాంతి సందర్భంగా మహిళల్లో ఉత్సాహం నింపేందుకు పార్టీ కార్యాలయంలో పెద్దఎత్తున ముగ్గుల పోటీలను నిర్వహించారు. అందరికీ ప్రత్యేక బహుమతులను అందించారు.

సేద తీరడానికి సిమెంటు బల్లలు



చిత్తూరు నగరపాలక పరిధి విస్తరిస్తున్న నేపథ్యంలో రోజు వేల మంది నగరాన్ని సందర్శిస్తుంటారు. వారు విశ్రాంతి తీసుకోవడానికి సరైన వసతి లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని కలెక్టరేట్, పీవీకేఎన్ డిగ్రీ కళాశాల, సావిత్రమ్మ, ఎన్‌పీ సావిత్రమ్మ కళాశాల, కృష్ణవేణి జూనియర్ కళాశాల, గిరింపేట, బీవీరెడ్డి, చిల్డ్రన్స్ పార్కు, కట్టమంచి చెరువు కట్ట వద్ద, జిల్లా కోర్టు, ప్రభుత్వాస్పత్రి, కన్నన్ కళాశాల గ్రౌండ్స్‌లో సిమెంటు బల్లల్ని ఏర్పాటు చేశారు.

మహిళలంతా టీడీడీ వైపే



వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు తగిన గుర్తింపు ఇవ్వలేదు. ఇప్పుడు మహిళలంతా టీడీపీవైపే ఉన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చిన మాట మేరకు టికెట్ల విషయంలో యువతకు ప్రాధాన్యమిచ్చారు. జిల్లాలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. వ్యాపారవేత్తగా తనకున్న పరిచయాలతో నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు గురజాల కృషి చేస్తారు. ఆయన గెలుపు కోసం కుటుంబ సాధికార సభ్యుల (కేఎస్ఎస్) ద్వారా డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నాం. అలాగే టీడీపీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నాం. ఈ ఎన్నికల్లో గురజాలను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం.

- కార్జాల అరుణ,తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు

ప్రజాసేవకుడిని గెలిపించుకుందాం



గురజాల జగన్మోహన్‌కు ప్రజాసేవ చేయాలనే తపన ఉంది.అందుకే గురజాల చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో మంచి పేరు తెచ్చుకుంటున్నారు. నియోజకవర్గంలోని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నేతలతో సఖ్యతతో ఉంటారు. ఆయన గెలుపు కోసం అందరం కలసికట్టుగా పోరాడతాం.

- కటారి హేమలత,మాజీ మేయర్

స్వశక్తితో ఎదిగిన వ్యక్తి



స్వశక్తితో ఆర్థికంగా ఎదిగిన గురజాల జగన్మోహన్‌కు తాను పుట్టిన ఊరికి సేవ చేయాలనే తపన ఉంది. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తుంటారు. తక్కువ సమయంలోనే యువ నేతగా ప్రజల విశ్వాసం చూరగొన్నారు. నియోజకవర్గంలోని యువతలో ఉత్సాహం నింపారు. ఇలాంటి వారిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం మనందరి బాధ్యత.

- కోదండయాదవ్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

యువతకు ఆదర్శం



కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగిన గురజాల జగన్మోహన్ యువతకు ఆదర్శం. ప్రజా సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి రావడం ఆహ్వానించదగిన విషయం. ఎలాంటి ఆరోపణలు లేని, మచ్చలేని నేతగా పేరు తెచ్చుకున్నారు. ఆయన గెలుపు కోసం తెలుగు యువత ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో పనిచేస్తాం.

- వరుణ్ కుమార్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి

ఎస్సీలందరూ టీడీపీతోనే



చిత్తూరు రూరల్ మండలంలో 26 వేల ఓట్లు ఉంటే అందులో అత్యధిక ఓటర్లు దళితులే. ముందు నుంచి మండలంలో మెజారిటీ దళితులు టీడీపీతో నడుస్తున్నారు. ఈసారి కూడా మండలంలో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి గురజాలకు 4 వేలకుపైగా ఆధిక్యత తీసుకొస్తాం.


- శశికర్ బాబు, టీడీపీ చిత్తూరు మండల అధ్యక్షుడు



ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అందుకే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీని ఓడించి టీడీపీ గెలిపించాలనే ఉత్సాహంతో ప్రజలు, యువత ఉంది. అందుకే పార్టీ అధిష్ఠానం కూడా గెలిచే వారికే టికెట్‌ను కేటాయించింది. యువత పార్టీకి వెన్నుముక. అందుకోసమే గురజాలను చిత్తూరు నియోజకవర్గ అభ్యర్థిగా ఎంపిక చేశారు. పార్టీలో సీనియర్లను కలుపుకొని వెళ్తుండడంతో పాటు పార్టీకి దూరంగా ఉంటున్నవారిని కూడా ఆహ్వానించి మద్దతు కోరడమే గురజాల గెలుపునకు నిదర్శనం.

- సుబ్రహ్మణ్యం నాయుడు, గుడిపాల మండల టీడీపీ అధ్యక్షులు



టీడీపీలోనే బీసీలకు గుర్తింపు

టీడీపీ హయాంలోనే బీసీలకు గుర్తింపు ఉండేది. బీసీ కులాలన్నింటికీ ఒకే కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వాటి ద్వారా రుణాలు, ఇతర సంక్షేమ పథకాలను అమలు చేసేవారు. వైసీపీ వచ్చాక కులానికో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు తప్ప ఒక్క బీసీకి రుణం ఇచ్చిన దాఖలాలు లేవు. చిత్తూరు టీడీపీ టికెట్‌ను యువ నాయకుడు గురజాలకు ఇవ్వడం మంచి పరిణామం. ఆయన కచ్చితంగా ఘన విజయం సాధిస్తారు. మేమంతా పనిచేసి గెలిపించుకుంటాం. ఎమ్మెల్యే కాక ముందే ఆయన ఆపదలో ఉన్నవారికి సేవ చేస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక అలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తారనే నమ్మకం ఉంది.

- నాగరాజ యాదవ్, గుడిపాల మాజీ ఎంపీపీ

మెజారిటీతో గెలిపించుకుంటాం!



పార్టీ ఆవిర్భావం నుంచీ పార్టీలో ఉన్నా. అందులో భాగంగానే చిత్తూరు టీడీపీ టికెట్ ఆశించిన మాట వాస్తవమే. అయితే అధిష్ఠానం ఎవరికి టికెట్టు ఇచ్చినా పని చేసి గెలిపించుకోవాలనేది ముందుగానే నిర్ణయించుకున్నా. గురుజాల జగన్‌ను ఉమ్మడి అభ్యర్థిగా టీడీపీ అధిష్ఠానం ప్రకటించింది. ఆ నిర్ణయాన్ని గౌరవిస్తున్నా. జగన్‌కు టికెట్ ప్రకటించిన నాటి నుంచే ఆయన గెలుపునకు కృషి చేస్తున్నా. ఆ మాదిరిగానే జగన్‌ను అత్యంత మెజారిటీతో గెలిపించుకుంటాం. అందుకోసం నా వంతు కృషిగా చిత్తూరు నియోజకవర్గమంతా తిరిగి పనిచేస్తా. చిన్న కార్యకర్తల నుంచి నాయకుల వరకు అందరితో కలుపుకొని జగన్ గెలుపునకు కృషి చేస్తా.

- చంద్రప్రకాష్, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు

కలసికట్టుగా విజయం కోసం కృషి



ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో టీడీపీ అధికారంలోకి కచ్చితంగా రావాలి. దీనికోసం చిత్తూరులోనూ గురజాల జగన్మోహన్ విజయానికి ప్రజలు సహకరించాలి. సీనియర్ నేతలందరినీ ఆయన కలుపుకొని పోతున్నారు. నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తారనే నమ్మకం ఉంది. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు గురజాల జగన్మోహన్ గెలుపునకు పూర్తిగా సహకరించాలి.

- కాజూరు బాలాజీ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు



ఓం శక్తి భక్తుల బస్సుయాత్రను జెండా ఊపి ప్రారంభిస్తున్న చెన్న కేశవనాయుడు

నిత్యం దైవ సన్నిధిలో...

నిత్యం దైవ ప్రార్థన లేనిదే ఎలాంటి కార్యక్రమాలు చేపట్టని జీజేఎం ట్రస్టు చైర్మన్ గురజాల జగన్మోహన్ నగరంలో మతాలకు అతీతంగా అన్ని దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అదేవిధంగా ఆలయాలు, చర్చిలు, మసీదుల్లో నిత్యం జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారంగా ఆర్థికసాయం చేయడం, ఆలయాల పునర్నిర్మాణం, చర్చిల్లో మౌలిక వసతులు, మసీదుల్లో ముస్లింలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారు. దీంతో పాటు జాతీయ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 52 రోజుల పాటు జైలులో ఉండగా ఆయన విడుదల కోసం తన ఇంట్లో 11 రోజుల పాటు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన రుత్వికులు, వేద పండితులు, యాగ నిర్వాహకులను ఆహ్వానించి మహాచండీ యాగం నిర్వహించారు. బాలకృష్ణ గురూజీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పూజలు జరిపారు. ఇటీవల నగరంలో మహాశివరాత్రి మయాన సేవల సందర్భంగా గుర్రప్పనాయుడు వీధి అంకాలపరమేశ్వరి ఆలయానికి రూ.లక్ష నిధులను అందించారు. ఆలయాలు, మసీదులు, చర్చిల కోసం రూ.70 లక్షలను విరాళంగా ఇచ్చారు. మేళ్ మరవత్తూరును పేద భక్తులు సందర్శించడానికి 400 బస్సులను ఏర్పాటు చేసి రానుపోను ఖర్చులను భరించారు. మురకంబట్టు వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో కల్యాణ మండపం నిర్మాణానికి రూ.7.50 లక్షలు, గుడిపాల మండలం నరహరిపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రార్థనా మందిరం, డైనింగ్ హాలు నిర్మాణానికి రూ.7.50 లక్షలను విరాళంగా అందించారు.





సతీమణి ప్రతిమ, కుమారుడు నితీష్ చౌదరితో గురజాల జగన్మోహన్



సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న గురజాల



గురజాలతో కలిసి ప్రచారంలో మిగిలిన ఆశావహులు



మురకంబట్టులో నిర్మాణంలోని కల్యాణ మండపం వద్ద..



మహా చండీయాగంలో జగన్, కుటుంబ సభ్యులు



ఇల్లిల్లూ తిరుగుతాను

నా సొంత మండలం గుడిపాల. 1994లో నేను టీడీపీ తరపున వేపంజేరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చిత్తూరు రూరల్, గుడిపాల మండలాలు కూడా అందులోనే ఉండేవి. దీంతో గుడిపాల, చిత్తూరు రూరల్‌లో నేను చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో గుర్తింపు ఉంది. పార్టీ కార్యకర్తలతో పాటు నన్ను అభిమానించేవాళ్లు కూడా ఉన్నారు. గురజాల జగన్మోహన్ గెలుపు కోసం ఈ రెండు మండలాల్లోని ప్రతి గ్రామానికి తిరిగి కృషి చేస్తాను. టీడీపీ అవసరాన్ని గుర్తు చేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజల్ని కోరుతాను.

- ఆర్.గాంధీ, మాజీ ఎమ్మెల్యే

వైసీపీ రౌడీయిజం సాగదు

గురజాల జగన్ పట్ల శ్రేణులు సంతోషంగా ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో నేను ఎన్నికల ఇన్‌ఛార్జిగా పనిచేశాను. నగరంలోని ప్రతి వార్డులోనూ పూర్తి అవగాహన ఉంది. ఎక్కడెక్కడ లోటుపాట్లు ఉన్నాయో, లీడర్లు ఎక్కడ దూరంగా ఉన్నారో వారందర్నీ సమన్వయం చేయడం నా బాధ్యత. యువతలో నాకు మంచి ఆదరణ ఉంది. వీటినంతా గురజాలకు ఓట్ల రూపంలో లాభం చేకూరేలా నేను కృషి చేస్తా. చిత్తూరులో పోలింగ్ సమయంలో వైసీపీ వాళ్లు రౌడీయిజం చేస్తారనే ఫోబియా ప్రజల్లో ఉంది. దాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని అందరిలో నింపుతాను.

- మహదేవ సందీప్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి



● బాబు.. సూపర్ సిక్స్

సంపద సృష్టికి ష్యూరిటీ..
సంక్షేమం అమలుకు గ్యారెంటీ

టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తామని ఆ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించారు. పేదలకు అండగా నిలిచేందుకు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే సంపద సృష్టికి చర్యలు తీసుకుంటామని నాయకులు స్పష్టం చేస్తున్నారు. ఆరు పథకాలు అమలు చేస్తామని గ్యారెంటీ ఇస్తూ ఇంటింటికీ వెళ్లి చేస్తున్న ప్రచారానికి మంచి స్పందన వస్తోంది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అమలు చేసే పథకాల వివరాలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. బాబు ష్యూరిటీ .. భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ టీడీపీ ప్రకటించిన ఆరు పథకాల ద్వారా సంవత్సరానికి ఒక్కో కుటుంబానికి రూ.1.22 లక్షల వరకు సాయం అందుతుందని ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నారు.

మహాశక్తితో మహిళలకు పెద్దపీట

మహిళలకు అండగా నిలిచేందుకు మహాశక్తి పథకాన్ని ప్రకటించారు. ఇందులో భాగంగా తల్లికి వందనం పేరిట ఇంట్లోని పిల్లలందరి చదువుకు ప్రభుత్వం నుంచి ఏటా రూ.15వేలు చొప్పున అందించనున్నారు. ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి యువతికి నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు అందజేస్తామని హామీ ఇచ్చారు. దీపం పేరిట ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తామని ప్రకటించారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీనిచ్చారు. నిబంధనల పేరిట కోత విధించకుండా చర్యలు తీసుకుంటామని టీడీపీ నాయకులు స్పష్టమైన హామీ ఇస్తుండడంతో మహాశక్తి పథకాన్ని మహిళలు స్వాగతిస్తున్నారు.



ఎన్నికల ప్రచారంలో హారతులు అందుకుంటూ..

వ్యవసాయానికి అండగా అన్నదాత



రైతులకు అండగా నిలిచేందుకు టీడీపీ ఎన్నికల ప్రణాళికలో ప్రాధాన్యమిచ్చారు. అన్నదాత పథకం కింద రైతులకు ఏటా రూ.20 వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. పెట్టుబడి సాయం కింద ప్రత్యేకంగా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. గతంలో రైతు రుణాల రద్దుతో బాసటగా నిలిచిన టీడీపీ, ఈసారి అధికారంలోకి వస్తే వ్యవసాయానికి మరింత సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటుందని నాయకులు తెలిపారు.

యువతకు భరోసాగా యువగళం



ఉపాధి అవకాశాలు లేక నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న యువతకు భరోసాగా నిలవడానికి యువగళం పథకం అమలు చేస్తామని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చింది. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పన, నిరుద్యోగులకు నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించారు. యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా స్థానికంగానే ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని స్పష్టం చేయడంతో నిరుద్యోగులు, యువతలో ఆశలు చిగురిస్తున్నాయి.



పేదరిక నిర్మూలన దిశగా పూర్ టు రిచ్



పేదలను ధనవంతులుగా తీర్చిదిద్దేందుకు వీలుగా పూర్ టు రిచ్ పథకం అమలు చేస్తామని ఎన్నికల ప్రణాళికలలో హామీ ఇచ్చారు. పేదలకు పలు అవకాశాలు కల్పించడం ద్వారా ఆదాయ వనరులను పెంచేందుకు వీలుగా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. పేదరిక నిర్మూలన దిశగా ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు చేస్తామని స్పష్టం చేశారు. సంపద సృష్టించి ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పేదరిక నిర్మూలన, వలసల నివారణకు చర్యలు తీసుకుంటామన వెల్లడించారు.

బీసీ హక్కుల రక్షణ చట్టం

రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీ వర్గాల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ఎన్నికల ప్రణాళికలో టీడీపీ హామీనిచ్చింది. బీసీ వర్గాలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక, ఇతర రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వడానికి వీలుకలుగుతుందని ఆయా సంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రక్షణ చట్టం తీసుకొస్తామని హామీ ఇవ్వడంతో అన్ని రకాలుగా అండ దొరుకుతుందని పలువురు ప్రతినిధులు వ్యాఖ్యానించారు.

ఇంటింటికీ రక్షిత నీరు



తాగునీటి సమస్య కారణంగా అనారోగ్యం బారిన పడకుండా పేదలు, ఇతర వర్గాల ప్రజలకు ఇంటింటికీ రక్షిత నీరు అందిస్తామని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి నేరుగా అందిస్తామని నాయకులు ప్రకటించారు. గతంలో కొన్ని ప్రాంతాల్లో ఎన్టీఆర్ సుజల ధార అందించి ఆదుకున్నారు. అదే స్ఫూర్తితో అందరికీ రక్షిత నీరు అందిస్తామని స్పష్టం చేస్తున్నారు.

చిత్తూరు అభివృద్ధి నా బాధ్యత

● కటారి కుటుంబంతో విడదీయలేని అనుబంధం
● ఆత్మీయ సమావేశంలో గురజాల జగన్మోహన్



సమావేశానికి హాజరైన ప్రజలు



సమావేశంలో మాట్లాడుతున్న గురజాల జగన్మోహన్

చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ చెప్పారు. గురువారం నగరంలోని గంగనపల్లెలో 22, 31, 32, 33, 34, 35, 36, 37 డివిజన్లకు సంబంధించి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల కార్యకర్తలు, నాయకులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీకి కంచుకోటగా గంగనపల్లెకు పేరుందన్నారు. కటారి మోహన్, కటారి అనురాధ కుటుంబంతో తనకు విడదీయలేని అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. చిత్తూరు అభివృద్ధికి కటారి కుటుంబం చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. టీడీపీ హయాంలో మేయరుగా కటారి హేమలత రోడ్లు, డ్రైనేజి, వీధి దీపాలు తదితర మౌలిక వసతులు కల్పిస్తే.. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు. తాను ఎమ్మెల్యే అయిన సంవత్సరంలో చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రారంభోత్సవం చేయిస్తానని హామీ ఇచ్చారు. గంగనపల్లెలోని ప్రతి కుటుంబం కటారి కుటుంబ సభ్యులేనని, వారికి తాము రుణపడి ఉంటామని మాజీ మేయర్ కటారి హేమలత చెప్పారు. టీడీపీని కటారి కుటుంబం ఎన్నటికీ వదలదని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో గురజాలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యేలు సీకే బాబు, ఏఎస్ మనోహర్, నేతలు దగ్గుమళ్ల ప్రసాదరావు, చంద్రప్రకాష్, కాజూరు బాలాజి, సీఆర్ రాజన్, కోదండయాదవ్, గురజాల సందీప్, వసంత్ కుమార్, గోళ్ళ హేమాద్రి నాయుడు, కంద సుబ్రి, చిట్టిబాబు, చైతన్య, హేమావతి డివిజన్ల నేతలు హరి దేవరాజు నవాజ్, కిరణ్, భరత్, సతీష్, పవన్, కమాల్ బాయ్, కిషోర్, గోపి, కటారి లావణ్య, మిలిటరి బాలాజి, సోము, వరదరాజులు, జ్యోతి రెడ్డి, మురళి, ఎస్వీ గోపి, కుమార్, గుణశేఖర్, నాయుడు, శ్యామల, సుబ్రమణ్యం, మురుగానందన్ తదితరులు పాల్గొన్నారు.



విజన్ ఉన్న నాయకుడు

యువనేతకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ప్రోత్సహించడాన్ని స్వాగతిస్తున్నా. గురజాల జగన్మోహన్ విజన్ ఉన్న నాయకుడు. చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తారు. ఇక్కడి సమస్యలు, ప్రజల అవసరాలు ఆయనకు బాగా తెలుసు. తన జీజేఎం ఫౌండేషన్ ద్వారా అనేకమందికి ఆర్థిక సాయం అందిస్తూ ఆదుకుంటున్నారు. బెంగళూరులో వ్యాపారాలు చేస్తుండడంతో, అక్కడి పారిశ్రామికవేత్తలతో మంచి సంబంధాలున్నాయి. దీనివల్ల నియోజకవర్గానికి పలు కంపెనీలను తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారనే నమ్మకముంది. క్షేత్రస్థాయిలో పర్యటించి గురజాల గెలుపు కోసం కృషిచేస్తా.

- సీఆర్ రాజన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



ముస్లిం మైనార్టీలకు భరోసా

చిత్తూరు నియోజకవర్గంలోని మైనార్టీల సమస్యల పరిష్కారానికి గురజాల జగన్మోహన్ భరోసా ఇస్తున్నారు. మసీదుల అభివృద్ధికి, పేద ముస్లిం పిల్లల చదువులకు, వివాహాలకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. నాయకుడిగా కార్యకర్తల సమస్యలపై తక్షణం స్పందిస్తూ ధైర్యం చెబుతున్నారు. ఇలాంటి వారు ఎమ్మెల్యే అయితేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది. ఆయన గెలుపుకోసం ముస్లిం మైనార్టీలుగా మావంతు సహకారం అందిస్తాం. భారీ మెజారిటీతో గెలిపిస్తాం.

- జాఫర్, చిత్తూరు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు

గెలుపు గుర్రం గురజాల

అంచెలంచెలుగా.. అందరివాడిగా..

- అన్ని వర్గాలకూ ఆత్మీయుడిగా
- చిత్తూరు అభివృద్ధికి ఆశాదీపంగా

రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు బై బై జగన్ అంటున్నా.. చిత్తూరులో మాత్రం జై జై జగన్ అంటున్నారు. ఆయన సీఎం జగన్ కాదు. టీడీపీ అభ్యర్థి గురజాల జగన్మోహన్. సీఎం జగనేమో తోబుట్టువులను కూడా కాదనుకునే రకం. చిత్తూరు టీడీపీ అభ్యర్థి జగనేమో తోడబుట్టనివారికి సైతం తోడుగా ఉంటానని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చేయి చాచి అడిగిన ఆపన్నులకు చేతనైనంత సాయం చేస్తున్నారు.



బయటి ప్రాంతాల్లో ఎంత ఎదిగినా జన్మనిచ్చిన గడ్డకు సేవ చేస్తేనే నిజమైన ఆత్మ తృప్తి అన్న తండ్రి చెన్న కేశవులు నాయుడి మాటను స్ఫూర్తిగా తీసుకున్నారు. తన సేవల్ని విస్తృతంగా అందించాలంటే రాజకీయ రంగమే ప్రధాన మార్గమని భావించారు.అందుకు అనుగుణంగా చిత్తూరులో తన శాశ్వత నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నారు. జీజేఎం ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. రాజకీయ దైవంగా భావించే ఎన్టీఆర్‌ను, గురువుగా భావించే చంద్రబాబును అమితంగా ఆరాధించే ఆయన టీడీపీకి తన విధేయతను నిరూపించుకుంటున్నారు. మరోవైపు లెక్కలేనన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు.



నారా భువనేశ్వరితో గురజాల తదితరులు

తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని, ప్రభుత్వ నిధులతో పాటు తన పరిచయాలను, శక్తి సామర్థ్యాలను పూర్తిగా వినియోగిస్తానని చెబుతున్నారు. టీడీపీ టికెట్ ఆశావహుడిగా తెరపైకి వచ్చిన అనతికాలంలోనే నిగర్విగా తన ప్రవర్తనా శైలితో అన్ని వర్గాల ఆదరాభిమానాలు పొంది అందరివాడిగా బరిలో నిలిచారు. అప్పటివరకు టీడీపీ ఎమ్మెల్యే టికెట్ ఆశించిన నాయకులంతా ముక్తకంఠంతో గురజాల గెలుపుకోసం పిలుపునివ్వడం ఆయన వినమ్రతకు, కలుపుగోలుతనానికి నిదర్శనం. చిత్తూరు రాజకీయంలో విభిన్న ధ్రువాలుగా ముద్రపడిన సీకే బాబు, ఆరణి శ్రీనివాసులు, ఏఎస్ మనోహర్ సైతం గురజాల గెలుపుకోసం నడుం బిగించారంటే అతని సమర్థత పట్ల వారికున్న నమ్మకానికి నిదర్శనం. ఇప్పుడు చిత్తూరు నగర పరిసరాల్లో ఎలాంటి ఆపదలో ఉన్నవారికైనా సాయం కావాలంటే గుర్తొచ్చే పేరు గురజాల జగన్ అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రజల మనసు గెలుచుకున్న గురజాల జగన్‌మోహన్‌ను అందుకే తెలుగుదేశం అధినేత చంద్రబాబు చిత్తూరు అసెంబ్లీ అభ్యర్థిగా తొలి జాబితాలోనే ప్రకటించారు.



సీకే లావణ్యను సత్కరిస్తున్న గురజాల జగన్ దంపతులు, ఆయన తల్లిదండ్రులు



ఇంటింటి ప్రచారంలో..



మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ మద్దతు కోరుతూ..



గుడిపాలలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తూ...



ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు



గుడిపాలలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో నేతల సంఘీభావం



సొంతూరైన గుడిపాల మండలం కోలావూరులో తన ఆర్థికసాయంతో నిర్మించిన కోదండరామ స్వామి దేవస్థానం ఎదుట మహిళలతో గురజాల



గజమాలతో గురజాలను సన్మానిస్తున్న అభిమానులు